జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | ఆదివారం 2 మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 181 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# కార్యకర్తల వల్లే విజయం



### మొన్నటి ఎన్నికల్లో కరెక్ట్ గా చేసుంటే పులివెందుల కూడా మనదే అయ్యేది: సీఎం చంద్రబాబు

### జీడీ నెల్లూరులో టీడీపీ కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం

### ఇక క్రమం తప్పకుండా కార్యకర్తలను కలుస్తుంటానని వెల్లడి

### వైసీపీ నేతలకు సాయం చేస్తే పాముకు పాలు పోసినట్టేనని స్పష్టీకరణ

**ప్రజాజ్యోతి చిత్తూరు జిల్లా**

చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో నేడు పేదల సేవలో కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యకర్తలను చూస్తే తనకు కొండంత ధైర్యం వస్తుందని అన్నారు. గత 8 నెలలుగా పరిపాలనలో నిమగ్నమయ్యానని, అందుకే పార్టీ శ్రేణులతో సమావేశం కాలేకపోయానని వివరణ ఇచ్చారు. మళ్లీ ఇన్నాళ్లకు కుటుంబ సమానులైన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. "30 ఏళ్ల తర్వాత జీడీ నెల్లూరు కోటపై టీడీపీ జెండా ఎగురవేశాం. పార్టీ విజయం కోసం కార్యకర్తలు ప్రాణం పెట్టి పనిచేశారు. మీకు నేను పూర్తిగా సహకరిస్తా. ఈ నియోజకవర్గం పార్టీకి కంచుకోటగా మార్చాలి. తంబళ్లపల్లి, పుంగనూరులో కొంచెం గురి తప్పాం తప్ప జిల్లా అంతటా టీడీపీ జెండా ఎగిరింది. వై నాట్ 175, వై నాట్ కుప్పం అన్నవాళ్లు ఇప్పుడు ఏమయ్యారు.? మొన్నటి ఎన్నికల్లో సరిగా చేసుకుని ఉంటే పులివెందులలోనూ మనమే గెలిచేవాళ్లం. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొన్నాం. ఈసారి మనం పకడ్బందీగా వ్యవహరించడంతో ఉమ్మడి జిల్లాలో 12 స్థానాలు గెలిచాం. మిమ్మల్ని, నన్ను ఎన్ని ఇబ్బందుల పెట్టినా ప్రాణాలు పోయినా పర్వాలేదు గానీ, - మిగతా3లో



### అలా మాట్లాడినందుకే ఒక వ్యక్తి జైల్లో

# లబోదిబోమంటున్నాడు

### మార్చి 14న పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ

### సభ నిర్వహణ కమిటీలతో నేడు పీఏసీ చైర్మన్ నాదెండ్ల సమావేశం

### పవన్ వంటి నేతలను తిడితే హీరోలు కాదు జీరోలు అవుతారని వెల్లడి

**ప్రజాజ్యోతి అమరావతి**

జనసేన పార్టీ ఆవిర్భావ సభ మార్చి 14న పిఠాపురంలో జరగనున్న నేపథ్యంలో, పార్టీ ఆవిర్భావ సభ నిర్వహణ కమిటీలతో జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు సమావేశమయ్యారు. కాకినాడలో జరిగిన ఈ సమావేశంలో నాదెండ్ల మాట్లాడుతూ, సభ నిర్వహణపై కమిటీలకు దిశానిర్దేశం చేశారు. - మిగతా3లో

# దేశంలోనే ఏపీ పోలీసులు టాప్

### నేర రహిత సమాజస్థాపన కోసం కృషి

### నిజాయితీగా విధులు నిర్వర్తించాలి

### శిక్షణ పొందిన 394 ఎస్సైల్లో 97 మంది మహిళలు ఉండటం గర్వకారణం

### 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలు త్వరలో భర్తీ

### శిక్షణలో ప్రతిభ చూపిన వారికి పతకాలు, ట్రోఫీలు అందజేత

### అనంతపురంలో ఘనంగా ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌లో హోం మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా



**ప్రజాజ్యోతి అనంతపురం**

పోలీసు ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదు. పోలీస్ శాఖలో భాధ్యత కలిగిన సబ్ ఇన్‌స్పెక్టర్లుగా మీరు ప్రవేశిస్తున్నారు. నిజాయితీ, నిష్పక్షపాతం, బాధితులపట్ల సానుభూతి, విధిపట్ల నిబద్ధత. గౌరవప్రదమైన ఈ ఉద్యోగంలో మీరు సమాజాన్ని సుస్థిరంగా ఉంచి శాంతిభద్రతలు కాపాడే కీలక బాధ్యతలు కలిగి ఉంటారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించి, నేరాలను కట్టుదిట్టంగా అరికట్టడానికి, అలాగే చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడానికి మీరు సమర్ధవంతంగా పనిచేయాల్సిన ఆవశ్యకత వుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, బాధితులకు న్యాయం చేయడం ద్వారానే వారికి భరోసా కలుగుతుంది అని అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 394 ఎస్ఐలను ఉద్దేశించి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న 394 మంది ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం శనివారం ఘనంగా - మిగతా3లో



# మణిపూర్ సంక్షోభం..

- జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని..
- మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందే
- మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి
- ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

### పోసాని కృష్ణమురళికి

# తీవ్ర అస్వస్థత



**ప్రజాజ్యోతి అన్నమయ్య జిల్లా:**

కూటమి సర్కార్ అక్రమంగా పెట్టిన కేసులో అరెస్టైన ప్రముఖ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దాంతో సబ్ జైలు నుంచి రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు.. ఈసీజీతో పాటు మరికొన్ని రక్ష పరీక్షలు నిర్వహించారు. బీపీతో పాటు ఈసీజీలో తేడాలున్నట్లు వైద్యులు గుర్తించారు. మెరుగైన చికిత్స కోసం పోసానిని కడప రిమ్స్‌కు తరలించారు. గత రాత్రి నుంచి ఛాతి నొప్పితో బాధపడుతున్న పోసాని.. కొంతకాలంగా కడుపులో ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. ఎడమ భుజం నొప్పితో ఇబ్బందిపడుతున్నారు. తీవ్రమైన గొంతునొప్పి తో కూడా బాధపడుతున్న పోసాని.. మాట్లాడానికి కూడా - మిగతా3లో



# ‘స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి’

**న్యూఢిల్లీ :** భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా తమ ఉనికిని చాటుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఉద్ఘాటించారు. తన ‘స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి’ ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోందని ఆయన చెప్పారు. ఢిల్లీలో ఎన్ఎక్స్‌టి కాన్‌క్లేవ్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, భారత్ అపరిమిత సృజనల భూమిగా మారుతోందని, అందుబాటులో పరిష్కారాలు కనుగొంటున్నదని, ప్రపంచానికి వాటిని సూచిస్తోందని తెలిపారు. ఈ కాన్‌క్లేవ్‌లోనే ‘న్యూస్‌ఎక్స్ వరల్డ్’ చానెల్‌ను ఆవిష్కరించడమైంది. ‘ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది. ప్రపంచం అంతటి నుంచి ప్రజలు భారత్‌ను సందర్శించి అవగాహన చేసుకోవాలని వాంఛిస్తున్నారు’ అని మోడీ తెలియజేశారు. దేశం ఇప్పుడు తయారీ కేంద్రంగా, ‘ప్రపంచ కార్ఖానా’గా ఆవిర్భవిస్తోందని ప్రధాని వెల్లడించారు. ‘దశాబ్దాలుగా భారత్‌ను తమ పెరటి విభాగంగా ప్రపంచం పరిగణిస్తుండేది. ఇప్పుడు భారత్ ప్రపంచానికి కొత్త కర్మాగారంగా మారుతోంది. మేము ఇక ఎంత మాత్రం శ్రామికశక్తి కాము, కానీ దానికి బదులు ప్రపంచ శక్తిగా మారుతున్నాం’ అని మోడీ చెప్పారు. భారత పెరుగుతున్న రక్షణ ఉత్పత్తులు తమ ఇంజనీరింగ్, సాంకేతిక బలాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నాయని ప్రధాని ఉద్ఘాటించారు. ‘ఎలక్ట్రానిక్స్ నుంచి ఆటోమోబైల్ రంగం వరకు ప్రపంచం భారత స్థాయిని, సత్తాను తిలకించింది. భారత్ ప్రపంచానికి కేవలం ఉత్పత్తులను సమకూరుస్తుండడమే కాకుండా గ్లోబల్ సప్లయి చైన్‌లో విశ్వసనీయ, ఆధారపడదగిన భాగస్వామిగా మారుతోంది’ అని మోడీ చెప్పారు. వివిధ రంగాల్లో భారత నాయకత్వం ఏళ్ల తరబడి కఠిన శ్రమ, వ్యూహాత్మక విధాన నిర్ణయాల ఫలితమని ప్రధాని పేర్కొన్నారు. దేశం సెమీకండక్టర్లను, విమానవాహక



నౌకలను తయారు చేస్తున్నదని, ‘మఖానా’, చిరుధాన్యాలు వంటి సూపర్ ఆహారాలను, ఆయుష్ ఉత్పత్తులను, యోగాను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారని మోడీ తెలియజేశారు. భారత్ ప్రపంచానికి సున్నా సిద్ధాంతాన్ని అందజేసిన భూమి అని, అది ఇప్పుడు అపరిమిత సృజనల భూమిగా మారుతోం దని ప్రధాని చెప్పారు. ‘ప్రపంచానికి భద్రమైన, వ్యయనియంౖ తిత డిజిటల్ చెల్లింపు వ్యవస్థ అవసరమైనప్పుడు భారత్ యుపిఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)ను అభివృద్ధి చేసింది. ఇప్పుడు ఫ్రాన్స్, యుఎఇ, సింగపూర్ వంటి దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల్లో యుపిఐని మిళితం చేసుకుంటున్నాయి’ అని ఆయన తెలిపారు. కొవిడ్ 19 మహమ్మారి సమయంలో భారతీయ వ్యాక్సిన్ ప్రపంచానికి దేశ నాణ్యమైన ఆరోగ్య సేవ పరిష్కారాలను ప్రదర్శించిందని ప్రధాని తెలియజేశారు. ఆరోగ్య సేతు యాప్ ప్రపంచ ప్రయోజనార్థం సార్వత్రిక వనరుగా మారిందని మోడీ చెప్పారు. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మూడవ విడత తిరిగి ఎన్నిక కావడం ప్రజల నమ్మకాన్ని ప్రదర్శించిందని ప్రధాని చెప్పారు. భారత్ నుంచి కొత్త ప్రపంచ వార్తా చానెల్ దేశ విజయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తుందనే ఆశాభావాన్ని మోడీ వ్యక్తం చేశారు.

# ఇలా చేస్తే ఇండియా నంబర్ 1 ప్రపంచ బ్యాంకు ఏం చెప్పిందంటే..

ఇండియా ధనిక దేశంగా మారాలంటే ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందాలి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, 2047 నాటికి అధిక ఆదాయ దేశంగా మారాలంటే భారత్ ప్రతి ఏడాది సగటున 7.8శాతం వృద్ధిని సాధించాలి. ప్రస్తుతం ఇండియాలో తలసరి స్థూల జాతీయ ఆదాయం రూ. 2.22 లక్షలుగా ఉంది. ప్రస్తుత స్థాయి నుంచి తలసరి స్థూల జాతీయ ఆదాయం 17.48 లక్షలు అంటే దాదాపు 8 రెట్లు పెరిగితేనే.. 2047 నాటికి భారతదేశం అధిక ఆదాయ దేశంగా మారుతుందని.. అందుకోసం ఈ సూత్రాలను ఆచరణలో పెట్టాలని ప్రపంచ బ్యాంకు సూచించింది.

**ఈ రంగాల్లో సమాంతరంగా అభివృద్ధి చెందితే..**

ప్రపంచంలో నెం.1 దేశంగా భారత్ మారాలంటే.. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం.. దేశంలో కొత్త పెట్టుబడులు పెరగాలి. పరిశ్రమలు అభివృద్ధి చెందాలి. ఉద్యోగ అవకాశాలు ఎక్కువ సృష్టించగలగాలు. మరీ ముఖ్యంగా మౌలిక వసతులను బలోపేతం చేయాలి. రోడ్లు, రైలు మార్గాలు, విమానాశ్రయాలు, డిజిటల్ కనెక్టివిటీ మెరుగుపరచడం వల్ల వ్యాపార వాతావరణం మెరుగవుతుంది. దీనితోపాటు విద్యా వ్యవస్థను ఆధునికీకరించాలి. సాంకేతిక నైపుణ్యాలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. పరిశోధన రంగంలో పెట్టుబడులను పెంచాలి.

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించాలి..**

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశమైన భారతదేశం 2032 నాటికి ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశంగా మారుతుందని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. ఇది సాకారం కావాలంటే దేశంలో ఉన్న యువశక్తిని సద్వినియోగం చేసుకుని.. కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించాలి. కార్మిక



నిబంధనలను సరళీకరించి, మరింత మంది ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉంది. ఉత్పాదకతను పెంచేందుకు తయారీ రంగాన్ని బలోపేతం చేయాలి. మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ లాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలి. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు వ్యాపార నిబంధనలను సరళీకరించాలి.

**2047 నాటికి నెంబర్ 1 కావాలంటే..**

భారత వ్యవసాయ రంగాన్ని ఆధునికంగా మార్చాలి. కొత్త సాంకేతికతలను అందుబాటులోకి తేవాలి. కర్షకులకు ఎక్కువ ఆదాయం వచ్చేలా వ్యవస్థను మార్చాలి. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలి. ఈ మార్గంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందితే, 2047 నాటికి ప్రపంచంలోనే పెద్ద ఆర్థిక శక్తిగా మారే అవకాశం ఉంది. ప్రభుత్వ విధానాలు, ప్రజల భాగస్వామ్యం, పరిశ్రమల సహకారం ఉంటే, భారతదేశాన్ని ధనిక దేశంగా మార్చడం అసాధ్యం కాదు.

# మణిపూర్ సంక్షోభం.. కేంద్రం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ:** సంక్షోభంలో ఉన్న మణిపూర్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని.. మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇవాళ జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో హోం శాఖ మంత్రి అమిత్ షా సంబంధిత ఆదేశాలను జారీ చేశారు. మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి. ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోండి అని అమిత్ షా మణిపూర్ అధికార యంత్రాంగానికి సూచించారు. మణిపూర్‌లో రాష్ట్రపతి విధింపు తర్వాత.. అక్కడి శాంతి భద్రతలపై జరిగిన తొలి సమీక్షా సమావేశం ఇదే కావడం గమనార్హం. ఈ సమావేశానికి మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ఇతర ఉన్నతాధికారులు, సైన్యం..



పారామిలిటరీ తరపున ప్రతినిధులు హాజరయ్యారు. 2023 మే నుంచి ఈ ఈశాన్య రాష్ట్రంలో తెగల వైరంలో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొనేలా ప్రయత్నాలను కేంద్రం ఇప్పుడు ముమ్మరం చేసింది. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపూర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో.. ఇటీవల ఫిబ్రవరి 13వ తేదీన సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కల్లోల పరిస్థితులను ఆసరాగా చేసుకుని భద్రతా బలగాలకు చెందిన ఆయుధాలను కొందరు ఎత్తుకెళ్లారు. ఈ నేపథ్యంలో.. అక్కడి ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ భల్లా కీలక విజ్ఞప్తి చేశారు. తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్ణీత సమయంలోగా ఆయుధాలను తిరిగి ఇస్తే ఎలాంటి చర్యల ఉండవని.. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# లైంగిక ఆరోపణలన్నీ నిజం కాదు: కేరళ

**కొచ్చి:** మగవారిపై లేనిపోని లైంగిక ఆరోపణలు చేసే మహిళల ఆటలు ఇకపై చెల్లవు. తప్పుడు లైంగిక ఆరోపణలు చేసేందుకు ప్రయత్నించే మహిళలపై కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటివారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హైకోర్టు హెచ్చరించింది. ఫిర్యాదుదారులు చేస్తున్న ఆరోపణ అబద్ధమని తేలితే వారిపై చర్యలు తీసుకోవచ్చని కోర్టు తెలిపింది. మహిళలు దాఖలు చేస్తున్న లైంగిక వేధింపుల ఫిర్యాదులన్నీ నూరు శాతం నిజమైనవి కావని, అందుకే ఇటువంటి ఫిర్యాదులపై వివరణాత్మక దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఇటువంటి తప్పుడు ఫిర్యాదులు స్వీకరించిన సందర్భంలో సంబంధిత అధికారులే కాదు, సదరు కోర్టులు కూడా చిక్కుల్లో పడతాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఒక లైంగిక వేధింపుల కేసులో నిందితుడైన కన్నూర్‌కు చెందిన యువకునికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ, జారీ చేసిన ఉత్తర్వులలో కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ ఎ. బదరుద్దీన్ ఈ విధంగా పేర్కొన్నారు. కొందరు మహిళలు చేసే ఫిర్యాదులు అబద్ధమని తెలిసినా, వారిపై చర్యలు తీసుకునేందుకు పోలీసు అధికారులు తటపటాయిస్తుంటారని, అటువంటి సందర్భాల్లో పోలీసులు వెనకడుగు వేయాల్సిన అవసరం లేదని కోర్టు పేర్కొంది. అధికారుల నిర్ణయాలు సరైనవైతే కోర్టు వారి ప్రయోజనాలను కాపాడుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. తప్పుడు ఫిర్యాదుల కారణంగా బాధితులకు కలిగే హానిని ఏ విధంగానూ తీర్చలేమని, అందుకే పోలీసులు దర్యాప్తు దశలోనే నిజానిజాలను నిర్ధారించుకోవాలని కేరళ హైకోర్టు సూచించింది.



## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు



**ఢిల్లీ :** నిత్యం తీవ్ర వాయు కాలుష్యంతో కొట్టిమిట్టాడే ఢిల్లీలో కాలుష్య నివారణ చర్యలకు శ్రీకారం చుట్టింది తాజా బీజేపీ ప్రభుత్వం. ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యలను బీజేపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా ఈరోజు (శనివారం) సమీక్ష నిర్వహించారు పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా. ఈ సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది ఢిల్లీ ప్రభుత్వం. పాత వాహణాలపై ఆంక్షలు, స్మోగ్ నిరోధక చర్యలు తప్పనిసరి చేయడంతో పాటు పబ్లిక్ ట్రాన్స్ ఫోర్ట్ కు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించింది. ఢిల్లీలోని అన్ని ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి యాంటీ స్మోగ్ గన్ లను ఏర్పాటు చేయడాన్ని తప్పనిసరి చేయాలని నిర్ణయం తీసుకున్నఆరు. ఢిల్లీలో కొన్ని పెద్ద హోటళ్లు, కొన్ని పెద్ద కార్యాలయం సముదాయాలు, ఢిల్లీ విమానాశ్రయం, పెద్ద నిర్మాణ స్థలాలకు వెంటనే యాంటీ స్మోగ్ ఎక్స్ ని ఇన్ స్టాల్ చేయడాన్ని తప్పనిసరి చేయనున్నారు.

**వాహనాలకు 15 ఏళ్లు దాటితే..**

ఇక 15 ఏళ్లు దాటిన వాహనాలకు ఢిల్లీ బంకుల్లో ఇంధనం నిలిపివేయనున్నారు. 15 ఏళ్ల పైబడిని వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## అసెంబ్లీలో విపక్ష నేత హోదా మాకు ఇవ్వాలి: సంజయ్ రౌత్



ముంబై: మహారాష్ట్ర శాసనసభలో తమ పార్టీకి విపక్ష నేత హోదా ఇవ్వాలని శివసేన నేత సంజయ్ రౌత్ డిమాండ్ చేసారు. మహారాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 3 నుంచి 26 వరకూ జరుగనున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీలో 10 శాతం సీట్లు లేకున్నా కూడా గతంలో విపక్ష పార్టీలకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లభించిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. 288 మంది సభ్యుల అసెంబ్లీలో విపక్షాల బలం సుమారు 50 వరకూ ఉన్నట్లు ఆయన తెలిపారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న తమ విజ్ఞప్తికి స్పీకర్ ఆమోదం తెలుపుతారని ఆశిస్తున్నట్లు చెప్పారు. మహారాష్ట్ర అసెంబ్లీలో శివసేన (యూబీటీ)కి 20 మంది ఎమ్మెల్యేలు ఉండగా, కాంగ్రెస్‌కు 16 మంది ఎమ్మెల్యేలు, శరద్‌పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీకి 10 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. కాగా, అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాను శివసేన (యూబీటీ) కోరితే, శాసనమండలిలో ప్రతిపక్ష హోదాను తాము కోరనున్నట్టు కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ప్రస్తుతం శాసన మండలిలో శివసేన (యూబీటీ)నేత అంబదాస్ దాన్వే విపక్ష నేతగా ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీగా ఆయన పదవీ కాలం 2024 ఆగస్టుతో ముగిసింది.

మోహన్ భగవత్‌ను ఫాలో అవుతున్నాం...

ప్రయాగ్‌రాజ్‌లో ఇటీవల ముగిసిన మహాకుంభమేళాకు పార్టీ నేతలు దూరంగా ఉండటంపై మీడియా అడిగిన ప్రశ్నకు సంజయ్ రౌత్ స్పందిస్తూ, తాము ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను ఉదాహరణగా తీసుకున్నట్టు చెప్పారు. ”మహాకుంభ్‌కు మోహన్ భగవత్ హాజరయినట్టు నేను చూడలేదు. మేము ఆయన కోసం వేచిచూశాం. అయితే ఆర్ఎస్ఎస్ సీనియర్ నేతలెవరూ అక్కడ మాకు కనిపించలేదు” అని సంజయ్ రౌత్ సమాధానమిచ్చారు.

## ఉత్తరాఖండ్: 46 మంది సేఫ్.. నలుగురి మృతి.. ఐదుగురు మిస్సింగ్



**డెహ్రాడూన్:** మంచు చరియలు విరిగిపడిన ఘటనలో నలుగురు కార్మికులు మృతి చెందినట్లు భారత సైన్యం శనివారం ప్రకటించింది. రెండో రోజు సహాయక చర్యల్లో 17 మందిని రక్షించినట్లు.. మిగిలిన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఛమోలి జిల్లాలో శుక్రవారం వేకువజామున బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ క్యాంప్ వద్ద భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 55 మంది బీఆర్‌వో కార్మికులు చిక్కుకుపోగా.. భారత సైన్యం రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. మంచు వర్షంతో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సరే నిన్న 33 మందిని.. ఇవాళ మరో 17 మందిని భారత సైన్యం రక్షించింది. వీళ్లలో తీవ్రంగా గాయపడిన వాళ్లను జోషిమఠ్‌లోని ఆస్పత్రులకు హెలికాప్టర్‌ల ద్వారా తరలించింది. చికిత్స పొందుతూ నలుగురు మృతి చెందినట్లు తెలిపింది. ఇండో–టిబెటన్ సరిహద్దు గ్రామమైన మనాలో.. సైన్యం కదలికల కోసం రోడ్ల నుంచి మంచును తొలగించే పనుల్లో బీఆర్‌వో బృందం తలమునకలైంది. ఈ క్రమంలో.. శుక్రవారం ఉదయం ఒక్కసారిగా మంచు కొండలు విరిగిపడ్డాయి. ఎనిమిది కంటైనర్‌లతో పాటు ఒక షెడ్డులో వాళ్లను మంచు చరియలు కప్పేశాయి. ఒకవైపు వర్షం.. మరోవైపు అడుగుల మేరలో పేరుకుపోయిన మంచులో మరికొన్ని ఏజెన్సీల సాయంతో సైన్యం సహాయక చర్యలు కొనసాగించింది. వీళ్లలో కొందరు ఉత్తరాఖండ్ నుంచి ఉండగా, చాలామంది బీహార్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, జమ్ము కశ్మీర్, ఇతర రాష్ట్రాలకు చెందినవాళ్లు ఉన్నారు. సహాయక చర్యలపై ఆ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామి సమీక్ష జరుపుతున్నారు. ప్రధాని మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తున్నామని అన్నారాయన.

# దేశంలోనే ఏపీ పోలీసులు టాప్

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం హెూం మంత్రి మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించారు. డ్యూటీని నిజాయితీగా, సమర్థవంతంగా ర్వర్తించడంతోపాటు ప్రజలకు నిష్పక్షపాతంతో కూడిన సేవలను అందించాలి. నూతనంగా ఎస్ఐలుగా శిక్షణ పూర్తిచేసుకున్న వారిలో 97 మంది మహిళలు ఉండటం సంతోషంగా వుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్త సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తన మెరుగైన పనితీరుతో ప్రజలను ఆకట్టుకుంటోంది. దేశంలోనే ఏపీ పోలీసులకు ఒక ప్రత్యేకత ఉంది. నేడు రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా నేర రహిత సమాజ స్థాపన కోసం మన ప్రభుత్వం పని చేస్తుంది. రాష్ట్రం లో ఒక ప్రధాన సమస్య గంజాయి. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. గంజాయి, డ్రగ్స్ పై సదస్సులు పెట్టి ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. ఈ గంజాయి నిర్మూలనకు యాంటి నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి పూర్తిగా గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేయడమే ధ్యేయంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది. కానిస్టేబుల్ నియామక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తాము. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఈరోజు నుండీ పదవీ విరమణ పొందే వరకు ఈ ప్రతిజ్ఞలోని అంశాలను మరువకూడదు. మానవ హక్కులను కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడు మరువకూడదు. చట్టపరంగా పని చేయాలి. పోలీసు సేవలు అవసరమైన వారి పట్ల మరింత సానుభూతితో ఉండాలి. మారుతున్న నేరాలకు అనుగుణంగా మనము అప్ డేట్ అయ్యి వాటిని ఛేదించాలి. ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తతమయ్యాయి. ఈ నేరాలకు కారణాలేవైనా కట్టడి



కోసం ప్రతీ జిల్లాలోను సైబర్ స్టేషన్ ఏర్పాటుకు కషి జరుగుతోంది. మహిళలు, చిన్నారులు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నాము. సైంటిఫిక్ ఎయిడ్స్ లను వినియోగించి కేసుల దర్యాప్తుల్లో నాణ్యతను పెంచి నిందితులకు శిక్షలు పడేలా కషి చేస్తున్నాము. ముఖ్యంగా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండటం, చివరి వరకు నిజాయితీగా, అంకితభావంతో పారదర్శకంగా విధులు నిర్వర్తించడం ప్రతీ పోలీసుకు ముఖ్యం. డ్రోన్ టెక్నాలజీ %-% ఆడియో%-%మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాలలో గంజాయి సాగుతో సహా వివిధ నేరాలపై నిఘా మరియు ట్రాఫిక్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించడానికి డ్రోన్‌లను విస్తతంగా ఉపయోగిస్తున్నారు. అనంతరం శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాలలో రాణించిన, ప్రతిభ కనపరిచిన శిక్షణార్ధులకు రాష్ట్ర హెూంశాఖామాత్యుల చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైనింగ్స్ విభాగం ఐజీపీ కె.వి మోహన్ రావు, ఏపీఎస్పీ బెటాలియన్స్ విభాగం ఐజీపీ రాజకుమారి, కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ఎస్పీలు పి. జగదీష్, వి.రత్న, అధకారులు రాధిక, మీనా, తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎమ్మెస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, పిటిసి కోర్స్ డైరెక్టర్ మల్లికార్జున వర్మ పాల్గొన్నారు.

# కార్యకర్తల వల్లే విజయం

-మొదటిపేజీ తరువాయి

వారికి లొంగబోమని పోరాడటంతో 93 శాతం సీట్లు గెలిచాం" అని వివరించారు.

ఆ రోజు టీడీపీని నేనే ఓడించుకున్నా

2004, 2019లో పార్టీని నేనే ఓడించుకున్నా. రాష్ట్రాన్ని బాగు చేయాలని, ప్రజల తలరాతలు మార్చాలని మిమ్మల్ని (కార్యకర్తలను) పట్టించుకోకుండా పని చేశా. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలబెట్టా. 2004లో ఓడిపోయాక అధికారంలోకి రావడానికి 10 ఏళ్లు పట్టింది. మళ్లీ 2014లో చాలా సమస్యలు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లో పార్టీని కాపాడుకోవడం చారిత్రాత్మక అవసరం. కానీ సమైక్య ముసుగులో వైసీపీ విభజన కోరుకుంది. అయినా ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మనల్ని గెలిపించారు.

2014-2019 మధ్య అవిశ్రాంతంగా పనిచేసి 13.5 గ్రోత్‌రేట్ సాధించాం. ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందంటే దానికి కారణం ప్రజలకు మంచి చేయకపోవడం వల్ల కాదు... కార్యకర్తల్లో అసంతృప్తి వల్లే. మీలో అనువణువు పసుపు రక్తం తప్ప మరొకటి ఉండదు. మీతో నేను మాట్లాడకుంటా ఉంటే మీరు కూడా నాపై అసంతృప్తిలో ఉంటారు. అందుకే కార్యకర్తల కోసం సమావేశం ఏర్పాటు చేశాను.

నాకు, కార్యకర్తలకు మధ్య దూరం ఉండదు

మునుపు ఎన్నికలయ్యాక కేడర్ కోసం ఆలోచించలేకపోయాం. కానీ ఈసారి కార్యకర్తలకు, నాకు గ్యాప్ ఉండదు. పర్యటనకు వెళ్లిన ప్రతిచోటా కార్యకర్తలు, నేతలతో సమావేశమవుతా. ప్రభుత్వంలో ఉన్న మనం ప్రజల కోసం ఏం చేస్తున్నామో చెప్పడానికి కూడా సోషల్ మీడియా ఒక ఆయుధం...ప్రజలకు సమాచారం త్వరగా చేరవేయడంలో కీలకంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి.




**వారికి మేలు చేస్తే పాముకు పాలు పోసినట్టే**

వైసీపీ నేతలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపకారం చేసే పరిస్థితి ఉండకూడదు. ఈ విషయం నేతలకు నేరుగా, గట్టిగా చెబుతున్నా. వైసీపీకి ఉపకారం చేస్తే పాముకు పాలు పోసినట్లే. శ్రేణులు కూడా ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు కాకుండా నాయకత్వం కింద పనిచేయాలి. ఎమ్మెల్యేలు, ఎంపీలు వన్ టైంగా చూసుకోవద్దు. మీరు రాజకీయాల్లో ఉన్నన్నాళ్లు ప్రజాప్రతినిధులుగా ఉండాలి. కార్యకర్తలకు మీరు అండగా ఉండాలి, అందుబాటులో ఉండాలి నాకు ఎన్ని పనులున్నా ఎక్కడికెళ్లినా కార్యకర్తలను కలవడం బాధ్యతగా పెట్టుకుంటా. మొన్నటి ఎన్నికల్లో నా మిత్రులను కూడా పక్కనబెట్టా. అవసరమైతే మీతో కలిసి టీ తాగుతా, భోజనం చేస్తానని చెప్పాగానీ పార్టీని త్యాగం చేయనని నా మిత్రులకు స్పష్టంగా చెప్పాను" అని చంద్రబాబు వివరించారు.

# తల్లికి వందనం పథకంలో వడపోత

నెల్లూరు,: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ లో అయితే నిధులు కేటాయించారు. అయితే ఈ పథకాలకు సంబంధించి నిధులు సరిపోతాయా? లేవా? అన్నదానిపై చర్చ జరుగుతుంది. ఈ ఏడాది రెండు సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని ప్రకటించడంతో బడ్జెట్ లో ఎంత మేరకు నిధులు కేటాయిస్తారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే రెండు పథకాలకు అరకొరగా నిధులు కేటాయించారని, ఇది దేనికి సంకేతమని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలను ఈ ఏడాది అమలు చేస్తామని ప్రకటించింది. అన్నదాత సుఖీభవ పథకానికి 6,300 కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ పథకం అమలు చేయాలంటే దాదాపు పదివేల కోట్ల రూపాయలు అవసరం కాగా, 6,300 కోట్ల రూపాయలను కేటాయించడం చర్చనీయాంశమైంది. ఇక ఈ పథకాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో పయ్యావుల కేశవ్ చెప్పలేదు. ఈ ఏడాది మాత్రం అమలు చేస్తామని చెప్పారు. అంటే వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేస్తారని భావించాలి. కేంద్ర ప్రభుత్వం జూన్ లేదా జులై నెలలో విడుదల చేసే పీఎం కిసాన్ పథకం నిధులతో పాటు అన్నదాత సుఖీ భవ పథకాన్ని కూడా అమలు చేసే అవకాశాలున్నాయి. రైతులు ఇందుకోసం మరో మూడు నెలలు వెయిట్ చేయాల్సి ఉంటుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇక తల్లికి వందనం కార్యక్రమం ఈ ఏడాది ప్రభుత్వం అమలు చేయనుంది. మే నెల నుంచి అమలు చేస్తామని స్పష్టంగా బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. అయితే ఈ పథకం కింద 9,407 కోట్ల రూపాయల నిధులను మాత్రమే కేటాయించిందంటున్నారు. దాదాపు పదమూడు నుంచి పథ్నాలుగు వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని చెబుతున్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత తక్కువ స్థాయిలో నిధులు కేటాయించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయని విపక్ష నేతలు అంటున్నారు.. ఈ రెండు పథకాలను ప్రస్తుతం బడ్జెట్ లో కేటాయించిన నిధులతో అమలు చేయాలంటే ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందంటున్నారు. ప్రధానంగా లబ్దిదారుల ఎంపికలోనే జల్లెడ పట్టే అవకాశముంది. స్పష్టమైన అర్హతలతో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉండటమే కాకుండా విద్యార్థుల హాజరు కూడా తల్లికి వందనం పథకంలో తీసుకునే అవకాశముంది. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద కూడా పీఎం కిసాన్ పథకం పొందే రైతులకు మాత్రమే చెల్లించే అవకాశలున్నాయి. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే జమ చేస్తామని చెబుతుంది కాబట్టి ఆ రకమైన నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. ఇక కౌలు రైతులకు కూడా ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం శుభపరిణామంగానే చూడాలి. మే నెల నుంచి మే నెల నుంచి... వచ్చే ఏడాది పాఠశాలలు ప్రారంభం కాగానే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తల్లికి వందనం పథకాన్ని ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మవొడి పథకం కింద తల్లి ఖాతాలోనే నిధులను జమ చేసేవారు. అయితే చంద్రబాబు నాయుడు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లికి వందనం పేరిట ప్రతి విద్యార్థికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులున్నా వారికి ఈ పథకం వస్తుందని కూడా చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో పదే పదే చెప్పారు. గత ప్రభుత్వం మాత్రం అమ్మఒడి ఇంటికి ఒక్కరికే ఈ పథకాన్ని అందించింది.. దీంతో పాఠశాలలు జూన్ నెల నుంచి ప్రారంభం కానున్నాయి. మే నెల నుంచి తల్లికి వందనం కింద నిధులు జమ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి వాళ్లు రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు ఉండాల్సి ఉంటుంది. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పడంతో ఇప్పటికే దీనిపై అధికారులు కసరత్తులు ప్రారంభించారు. హాజరు శాతం కూడా 75 శాతం పైన ఉంటేనే గత ప్రభుత్వం అమ్మఒడి పథకం నిధులు విడుదల చేసేది. దానిని ఈ ప్రభుత్వం అలాగే కొనసాగించే వీలుంది. దీంతో పాటు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికే ఈ పథకం వర్తింప చేయనున్నారు. తెలుపు రంగు రేషన్ కార్డు తప్పనిసరి. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా ఈ పథకం వర్తించదని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అయితే త్వరలోనే దీనికి సంబంధించి విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించనుంది

## అలా మాట్లాడినందుకే ఒక వ్యక్తి జైల్లో లబోదిబోమంటున్నాడు: మంత్రి నాదెండ్ల

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో విజయం సాధించాక జరుగుతున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన, పవన్ ను దూషించిన వారి గురించి ప్రస్తావించారు. పవన్ వంటి నేతలను తిడితే హీరోలు కాదు జీరోలు అవుతారని స్పష్టం చేశారు. "పవన్ కళ్యాణ్ గారిని వ్యక్తిగతంగా దూషించడం అందరికీ ఫ్యాషన్ అయిపోయింది. ఎమ్మెల్సీగా వ్యవహరిస్తున్న వ్యక్తి ఏ విధంగా మాట్లాడారో మనం చూశాం. నోరుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు. ఇలా మాట్లాడినందుకే ఒక వ్యక్తి జైల్లో కూర్చొని లబోదిబోమంటున్నాడు. ప్రభుత్వం మారినా కొందరు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు... వారిని వదిలిపెట్టం, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసే వారిపై బురద జల్లాలని చూస్తే దిగజారిపోతారు. పార్టీ, నాయకుడిని కించపరిచేలా ఎవరూ మాట్లాడినా జనసైనికులు, వీర మహిళలు కచ్చితంగా ఖండించాలి. అయితే దానికి సరైన పద్ధతి ఎన్నుకోవాలి" అని నాదెండ్ల వివరించారు.

## పోసాని కృష్ణమురళికి తీవ్ర అస్వస్థత

-మొదటిపేజీ తరువాయి

ఇబ్బందిపడుతున్నారు.

పోసాని తీవ్రమైన గ్యాస్టిక్ సమస్యతో బాధపడుతున్నారు. అబ్డామిన్ హెర్నియా సర్జరీలో ఇన్‌ఫెక్షన్ వల్ల పోసానికి తీవ్రమైన సమస్య ఉంది. హెర్నియా సర్జరీ తర్వాత నెలరోజులు ఆస్పత్రిలోనే పోసాని చికిత్స తీసుకున్నారు తీవ్రమైన వెన్నునొప్పితో మూడుసార్లు వోకల్ కార్డు సర్జరీ జరిగింది.కొద్ది రోజుల క్రితం పోసానికి గుండెకు సంబంధించిన చికిత్స జరగగా, హార్ట్ సర్జరీ చేసిన స్టంట్ వేశారు వైద్యులు. హార్ట్ సర్జరీ తర్వాత ఛాతిలో నొప్పితో బాధపడుతున్నారు పోసాని కాగా, పోసాని కృష్ణ మురళికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారు. గురువారం రాత్రి 9 గంటలకు పోలీసులు కృష్ణ మురళిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. పదేళ్ల క్రితం నంది అవార్డును తిరస్కరిస్తూ పోసాని చేసిన వ్యాఖ్యలపై స్థానిక జనసేన నేత ఫిర్యాదు మేరకు ఆయనపై అక్రమ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోసాని తరఫున మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి(%ూశీఅఱుజశీశ్రీబ ాబఎస్త్ఱుఎఝతీ =వఎఎఎ%) వాదనలు వినిపించారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లను ప్రస్తావిస్తూ, ఈ సెక్షన్లు ఆయనకు వర్తించవని వివరించారు. సంబంధం లేని సెక్షన్లతో పాటు అనవసర సెక్షన్లు పెట్టారని వాదించారు. ప్రభుత్వ న్యాయవాదులు కూడా ఈ కేసుకు సంబంధించి తమ వాదనలు వినిపించారు. దాదాపు 9.30 గంటలకు ప్రారంభమైన వాదనలు తెల్లవారుజాము వరకు కొనసాగాయి. ఇరుపక్షాల వాదనలు ఆలకించిన మెజిస్ట్రేట్ సాయితేజ్.. తెల్లవారుజామున పోసానికి 14 రోజుల రిమాండును విధించారు. అనంతరం పోసానిని రైల్వేకోడూరు సీఐ పి.వెంకటేశ్వర్లు, ఓబులవారిపల్లి ఎస్ఐ పి.మహేష్‌నాయుడులు తమ సిబ్బందితో ఉదయం 7.52 గంటలకు నేరుగా రాజంపేట సబ్ జైలు వద్దకు తీసుకొచ్చారు.

## గుంటూరు, కృష్ణా... ఇప్పుడు చిత్తూరు

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ లో వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను భయపెడుతున్నాయి. ఇప్పటికే అనేక మంది అరెస్టయ్యారు. కొందరు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. మరికొందరు ఇంకా జైలులోనే రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఇప్పటికే మాచర్లమాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ లు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. తర్వాత కొన్ని రోజుల క్రితం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా సినీ నటుడు పోసాని కృష్ణమురళికి రైల్వే కోడూరు కోర్టు పథ్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. దీంతో పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై వైసీపీలో జోరుగా చర్చ జరుగుతుంది.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన నాటి నుంచి టీడీపీ, జనసేన క్యాడర్ నుంచి ఒకటే డిమాండ్ వినపడుతుంది. తమ అధినేతలను,వారి కుటుంబాలను కించపర్చే విధంగా మాట్లాడిన వారిని ఇంకా ఎందుకు లోపలెయ్యలేదంటూ తెలుగు తమ్ముళ్లు ఆవేశంగా ప్రశ్నిస్తున్నారు. అయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. కానీ తొమ్మిది నెలలవుతున్నా తమ అధినేతలను, కుటుంబ సభ్యలను కించపర్చిన వారిని అరెస్ట్ చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అరెస్ట్ చేయాలంటూ నిలదీస్తున్నారు. నిజంగా ఇది అధికారంలో ఉన్న నేతలపై కొంత ఒత్తిడి పెరిగిందనే చెప్పాలి. కానీ ఇప్పుడు పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై పెద్దయెత్తున ఊహాగానాలు చెలరేగుతున్నాయి. మాజీ మంత్రి కొడాలి నాని ఇందులో ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారని చెబుతున్నప్పటికీ, ఈసారి మాత్రం చిత్తూరు జిల్లాకు చెందిన ఒక నేతను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. అనంతపురం జిల్లాకు చెందిన హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మార్చి 5వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే గోరంట్ల మాధవ్ కంటే ముందుగా రెడ్డి సామాజికవర్గం నేత ఒకరిని అరెస్ట్ చేసే అవకాశముందని టీడీపీ క్యాడర్ పెద్దయెత్తున చర్చ జరుగుతుంది.ఇప్పటికే సదరు నేతపై అనేక కేసులు నమోదయి ఉండటంతో పాటు అనేక అక్రమాలు గత ప్రభుత్వ హయాంలో జరిగాయన్న నిర్ధారణకు రావడంతో త్వరలోనే అరెస్ట్ కు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. అదే జరిగితే వైసీపీలో ఒక కుదుపు కుదిపినట్లే అవుతుంది. ఎందుకంటే బడా నేతను అరెస్ట్ చేయడంతో టీడీపీ నేతలతో సుదీర్ఘకాలం వైరం ఉన్న ఆ నేత పనిపట్టాలని చిత్తూరు జిల్లా టీడీపీ నేతలు కూడా పట్టుబడుతున్నారు. దీంతో త్వరలోనే ఆ నేతను అరెస్ట్ చేసే అవకాశముంది. ప్రస్తుతం కృష్ణా, గుంటూరు జిల్లాలకే పరిమితమయిన అరెస్ట్ ల పర్వం చిత్తూరు జిల్లాకు పాకే అవకాశముందని తేలడంతో ఫ్యాన్ పార్టీలో కొంత అలజడి రేగిందనే చెప్పాలి. మొత్తం మీద వరస అరెస్ట్ లతో వైసీపీ నేతలు భయపడిపోతున్నారు.

## నిధుల లేకుండానే నిర్మాణం

**విజయవాడ :** అసంబద్ధ రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ తమకంటూ అమరావతిని ప్రజా రాజధానిగా ఏర్పాటు చేసుకుందన్నారు పయ్యావుల కేశవ్. దీనికి ఆనాడు ఆమోదం తెలిపి.. అధికారంలోకి రాగానే మాట మార్చారని వైసీపీపై విమర్శలు చేశారు. మాట మార్చడమే కాకుండా.. అమరావతి విధ్వంసానికి కూడా నడుం బిగించారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాట పట్టి తమను తాము కాపాడుకుంటూ రాజధానిని కూడా కాపాడుకున్నారని కితాబు ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా. రాజధాని పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పయ్యావుల ప్రకటించారు. రాజధాని అనేది ఓ ప్రాంతం కోసం కాదు... రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే గ్రోత్ ఇంజిన్‌గా అమరావతిని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.మహారాష్ట్ర అభివృద్ధికి ముంబై ఎంత కీలకమో, తెలంగాణ వృద్ధికి హైదరాబాద్ ఎంత ముఖ్యమో, మనరాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి అమరావతి నిర్మాణం అంతే అవసరమన్నారు పయ్యావుల. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ప్రపంచ స్థాయి మౌలిక నదుపాయాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా అమరావతిని ముంబై, హైదరాబాద్‌తో నరితూగే ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ చేసిన కామెంట్స్ గుర్తు చేశారు. రాజధాని నిర్మాణం కోసం అంత డబ్బులు ఇవ్వలేం... కాబట్టే మూడు రాజధానుల ఏర్పాటు అన్నారన్ని తెలిపారు. రాజధాని వనుల నిర్మాణం కోసం బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదని వివరించారు.కానీ రాజధాని పనులు ప్రారంభం కాబోతున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్టు అని మరోసారి పునరుద్ఘాటించారు. తనకు తానే ఆర్థిక వనరులు సంపాదించుకునే ప్రాజెక్టు అమరావతి అని పేర్కొన్నారు. అది నిజమని ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంక్, హడ్కో వంటి ఆర్థిక సంస్థల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమరావతికి నిధులు నమకూర్చే ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. దీనితో రాష్ట్ర బడ్జెట్ సహాయం లేకుండానే స్వీయ పెట్టుబడి వనరులు కలిగిన రాజధాని నగర ప్రాజెక్టుగా 'అమరావతి' మారిందన్నారు.

# సంపాదకీయం

## యుఎస్ ఎయిడ్ ఉద్దేశం!

అంతర్జాతీయ అభివృద్ధికి సహాయం అందించేందుకు సంబంధించిన తమ సంస్థ (యు.ఎస్.ఎయిడ్)ను మూసేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని రెండు ప్రధాన పాలక పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌ల మధ్య ఇది ఒక ముష్టి యుద్ధానికి దారితీసింది. ఈ మూసివేత నిర్ణయంతో పాటు యు.ఎస్.ఎయిడ్ నిధుల గ్రహీతలుగా వున్న వారి జాబితా కూడా ప్రకటితమైంది. ఈ జాబితా ఆధారంగా భారతదేశంలో ఓటింగ్ శాతం పెంపుదల కోసం 2.1 కోట్ల డాలర్ల నిధులు అందినట్టు ట్రంప్ చెబుతున్నారు. ఆయన ఎవరో ఒకరిని ఎన్నికయ్యేలా చేసేందుకోసం ఈ నిధులు ఉద్దేశించాయంటూ ట్రంప్ ఈ వాదనను మరింత ముందుకు తీసుకువెళ్లారు. దీని కొనసాగింపుగా మరో ముఖాముఖిలో 'ఓటింగ్ శాతం పెంపుదల కోసం ఈ నిధి భారతదేశంలోని తన స్నేహితుడు మోడీకి చేరింద'ని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనలను తీవ్రంగా పరిశీలించవలసిన అవసరముంది. వీటిపై లోతుగా దర్యాప్తు చేయాలి. నిజమని తేలేట్టయితే గనక ఇది మన దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో విదేశీ శక్తుల ప్రత్యక్ష జోక్యం తప్ప మరొకటి కాబోదు. కనుక ఈ డబ్బు నిజంగా ఏ ప్రయోజనాల కోసం ఎవరికి చేరింది, తెలుసుకునే హక్కు మనకుంది. యు.ఎస్.ఎయిడ్ అనేది ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా అవసరమైన దేశాలకు, సమాజాలకు సహాయం అందజేసే అమాయకమైన సంస్థ ఏమీ కాదు. అమెరికా విదేశాంగ శాఖ వ్యవహారాల కొనసాగింపుగానే అది పనిచేస్తుంది. దాని దుందుడుకు విదేశాంగ విధాన ప్రయోజనాలను ముందుకు తీసుకుపోవడానికే పనిచేస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో నాటి సోవియట్ యూనియన్ ప్రభావాన్ని వెనక్కు కొట్టడానికే జాన్ ఎఫ్ కెనడీ యు.ఎస్.ఎయిడ్ నెలకొల్పారు. అప్పటి నుంచి ఆ యా దేశాలలో ప్రభుత్వాల మార్పులోనూ అమెరికా కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడి సోషలిస్టు ఉద్యమాలను అణచివేయడంలోనూ అది ముఖ్య పాత్రవహించింది. ఇటీవల అంటే 2023లో కూడా మెక్సికో మాజీ అధ్యక్షుడు ఆండ్రూ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రడార్ తన దేశ అంతర్గత వ్యవహారాలలో అమెరికా జోక్యాన్ని ఖండించారు. తన ప్రభుత్వానికి వ్యతిరేకమై గ్రూపులకు యు.ఎస్.ఎయిడ్ నిధులు నిలిపేయాలని డిమాండ్ చేశారు. 2014లో యు.ఎస్.ఎయిడ్ క్యూబన్ ట్విటర్ వేదికగా జున్‌జునే అన్న ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేసి సోషలిస్టు క్యూబాలో అశాంతి, అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నించింది. అమెరికా ప్రయోజనలకు ముప్పుగా పరిగణించే ప్రభుత్వాలను మార్చివేయడానికి తామిచ్చే సహాయాన్ని సాధనంగా వాడటమనేది కొత్త లక్షణమేమీ కాదు. భారత దేశానికి ఈ విషయంలో మినహాయింపు కూడా లేదు. కేరళలో ఎన్నికైన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ సహాయాన్ని ఎలా వినియోగించిందో సాక్ష్యాధారాలతో సహా బయటపడింది. 1957-59 మధ్య అంటే కేరళలో ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్ నాయకత్వాన కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన సమయంలో భారతదేశంలో పనిచేసిన అమెరికా మాజీ రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ ఒక ఇంటర్వ్యూలో ఆ విషయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారు. "మేము కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయం చేశామన్నది వాస్తవం' అని ఆయన చెప్పారు. ఆ ప్రభుత్వాన్ని తర్వాత రద్దు చేసిన సంగతి కూడా తెలిసిందే. బంకర్ వాస్తవాలు బయటపెట్టిన సంచలన ఈ ఇంటర్వ్యూ పాఠం రికార్డులు కొలంబియా విశ్వవిద్యాలయం మౌఖిక చరిత్ర విభాగం ఆర్కైవ్స్‌లో అందుబాటులో వున్నాయి. అదే విధంగా 1973-75 మధ్య భారత దేశంలో పనిచేసిన అమెరికా రాయబారి డేనియల్ పాట్రిక్ మొయిన్‌హాన్ ఇలాంటి మరో ఒప్పుకోలు ప్రకటన చేశారు. ప్రమాదకర శాంతి (డేంజరస్ పీస్) అనే తన పుస్తకంలో మోయిన్‌హాన్ కమ్యూనిస్టుల పట్టును ఎదుర్కోవడం కోసం కాంగ్రెస్ పార్టీకి అమెరికా రెండు సందర్భాల్లో ఒకసారి కేరళలో మరోసారి పశ్చిమ బెంగాల్‌లో నిధులు సమకూర్చిందని వెల్లడించారు. భారత దేశ అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో అమెరికా చాలా చురుకైన పాత్ర పోషించిందనీ, గట్టిగా జోక్యం చేసుకుందనీ అమెరికా రాయబారులు స్వయంగా ఒప్పుకున్న ఈ రెండు సందర్భాలు సుస్పష్టం చేస్తున్నాయి. ప్రజాస్వామికంగా ఎన్నికైన కమ్యూనిస్టు ప్రభుత్వాలను కూలదోసేందుకు ఆ విధంగా అమెరికా జోక్యం చేసుకుందని అర్థమవుతుంది. కనుక కాంగ్రెస్, బిజెపి (లేదా దాని పూర్వ రూపమైన జనసంఘ్)లకు విదేశీ జోక్యాన్ని ఆహ్వానించే విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదనే వాస్తవాన్ని బట్టి చూస్తే దేశ సార్వభౌమత్వం పట్ల ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల వారి నిబద్ధత ఏపాటిదో లేక నిబద్ధతా లేమి ఎంతటిదో కళ్లకు కడుతుంది. ఈ నేపథ్యంలో చూసినప్పుడు భారత దేశంలో ఓటింగు శాతం పెంపు కోసం 2.1 కోట్ల డాలర్ల చెల్లింపులు చేసినట్టు అమెరికా అధ్యక్షుడు వెల్లడించిన అంశం చాలా తీవ్రంగా తీసుకోవలసి వుంటుంది. దీన్ని విస్మరించడం లేదా తోసిపారేయడం కుదిరేది కాదు. అసలు అది దేనిగురించోనన్నట్లు మాట్లాడుతూ బిజెపి లేదా కాంగ్రెస్‌లు దాన్ని కప్పిపుచ్చడం జరగనివ్వకూడదు. ట్రంప్ ప్రభుత్వ వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయనీ ప్రభుత్వం దానిపై పరిశీలన జరుపుతున్నదనీ విదేశాంగ మంత్రి ప్రకటించారు. అంతకు మించి అసలు ఈ చెబుతున్న వాటిలో ఏమైనా నిజముందా లేదా అనేదానిపై మంత్రి పూర్తి మౌనమే వహించారు. కొన్ని మీడియా సంస్థలైతే ఈ నిధులు ఇండియా కోసం కాదనీ బంగ్లాదేశ్ కోసం ఉద్దేశించినవనీ వార్తలు ఇచ్చాయి. ట్రంప్ ఢాకాను ఢిల్లీ అని పొరబడి వుండొచ్చని చెప్పాయి. ఈ రకమైన వివరణ ఆశ్చర్యకరంగా వుండొచ్చు. ఏమైనా భారత దేశ వ్యవహారాల్లో యు.ఎస్.ఎయిడ్ జోక్యందారీ కార్యకలాపాలేమిటన్న దానిపై స్పష్టమైన పారదర్శకమైన వివరాలు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే వుంటుంది. ట్రంప్ చెప్పిన విషయాలపై ఆర్థిక శాఖ కూడా మౌన ముద్ర దాల్చింది. 2023-24లో ఏడు ప్రాజెక్టులకు గాను యు.ఎస్.ఎయిడ్ ద్వారా 75 కోట్ల డాలర్లు (సుమారు 6,501 కోట్ల రూపాయలు) చేరినట్టు ఆ శాఖ వార్షిక నివేదిక పేర్కొంది. నీటి సరఫరా, పారిశుధ్యం వంటి పథకాలు వీటిలో వున్నాయి. అయితే ఈ 2.1 కోట్ల డాలర్ల గురించి మాత్రం ఆ నివేదిక ప్రస్తావించలేదు. ప్రభుత్వ నివేదికలు చెప్పే ప్రకారం యు.ఎస్.ఎయిడ్ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకూ భారత దేశంలోని వివిధ రంగాలలో 555 ప్రాజెక్టులకు లక్షన్నర కోట్ల రూపాయల నిధులు సమకూర్చింది. వరసుగా వచ్చిన అన్ని ప్రభుత్వాలు ఏ పార్టీకి చెందినవనే దాంతో నిమిత్తం లేకుండా యు.ఎస్.ఎయిడ్ నిధులను ఉపయోగించుకున్నాయి. ఇదిలా వుంటే బిజెపి ప్రభుత్వం విదేశీ నిధుల (నియంత్రణ) చట్టాన్ని ఆయుధంగా మార్చుకుని వివిధ పరిశోధనా సంస్థలకూ, స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జివో)లకూ నిధులు రాకుండా అడ్డుకున్నది. అదే సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ దాని భావజాలంతో ముడిపడిన ఇతర సంస్థలు మాత్రం నిరాటంకంగా నిధులు తెచ్చుకోవడానికి అనుమతినిచ్చింది. ఈ పచ్చి ద్వంద్వ ప్రమాణాలు బిజెపి బూటకత్వాన్ని బట్టబయలు చేశాయి. మెజారిటీ మతతత్వ భావజాల ఎజెండాను ముందకు తీసుకుపోవడానికిగాను విదేశీ నిధులు వినియోగించే విషయంలో దానికి పెద్ద పట్టింపు లేదని కూడా తేటతెల్లం చేస్తున్నాయి. యు.ఎస్.ఎయిడ్ నిధుల పూర్తి వివరాలు, ఆ ప్రాజెక్టుల స్వభావం, భారతదేశ అంతర్గత వ్యవహారాలలో దాని చొరబాటు తప్పక బయటికి తేవాలి. తన వ్యాపార ప్రయోజనాలు నెరవేర్చుకోవడం కోసం ప్రభుత్వ విధానాలను అమెరికా ఏ విధంగా ప్రభావితం చేసిందో తెలుసుకోవలసిన హక్కు భారతీయులకు ఉంది. అంతకన్నా ముఖ్యంగా యు.ఎస్.ఎయిడ్ ద్వారా అమెరికా రాజకీయ ప్రభావం ఏ మేరకు నడించిందో తెలుసుకోవలసిన హక్కు మనకుంది. దేశ సమైక్యత, సార్వభౌమత్వాల పరిరక్షణకు సంబంధించి ప్రభుత్వం తన స్వచ్ఛతను నిరూపించుకోవడం అవసరం.

# రాష్ట్ర తొలి మహిళా మంత్రి మాసూమా బేగం

కాలం ఏదైనా సమాజంలో, మిగతా మతాల కన్నా ముస్లిం సమాజంలో ఇస్లాం మతంలో స్త్రీల పరిస్థితి పూర్తి భిన్నమైంది. మతాలన్నీ స్త్రీని, పురుషుని తర్వాతనే రెండవ స్థానంలో పరిగణిస్తున్నప్పటికీ, ఇస్లాం మతం స్త్రీని పరదా చాటు వ్యక్తిగా చూసింది. పరాయి పురుష ల కంటపడటమే నేరంగా కట్టడి విధించింది. పరదా అంటే కొన్ని వర్గాలలో మహిళలు వారి దేహాన్ని కనపడకుండా కప్పుకొనే సాంప్ర దాయ ఆచారం. కొన్ని ప్రాంతాలలో స్వచ్ఛందంగా, మరి కొన్ని ప్రాంతాలలో ఆంక్షల నేపద్యంలో మహిళలు స్వేచ్ఛగా మసలే హక్కును కోల్పోయారు. బురఖా అనేది ఇస్లాం మత ఆచారాలకు చిహ్నంగా మతపరమైన ఆంక్షలను విధిస్తుంది. అలా పరదా చాటు ముస్లిం స్త్రీలు సమాజంలో మిగతా వర్గాల స్త్రీల కన్నా ఎక్కువగా మత ఆచారాలు, పురుషాధిపత్యం విధించిన ఆచారాలు, ఆంక్షల వల్ల అణచి వేతకు, నిర్బంధానికీ గురి కావలసి వచ్చింది. మహిళలను మతపరమైన కార్యక్రమాలకు అనుమతించినప్పటికీ, శతాబ్దాలుగా ఎక్కువగా నిర్బంధాన్ని, ఆంక్షలనూ ఎదుర్కొన్నారు. ముస్లిం మహిళల విద్య విషయంలో...మదరసాల్లో విద్యా భ్యాసం కేవలం మగవారికే అందుబాటులో ఉన్నా, పట్టణాలు, నగరాల్లో ప్రాముఖ్యత కలిగిన కుటుంబాల స్త్రీలకు ఇళ్ళు, ఆంతరంగిక ప్రదేశాల్లో విద్య నేర్పేవారు, మహిళలు మత గ్రంథాలను, వ్యవహారికంగా పనికి వచ్చే నైపుణ్యాలను పెద్దల నుంచి, ఒకరి నుంచి ఒకరూ నేర్చుకునే వారు. అలా పరదా ధరించే సంప్రదాయం మాటున... సమాజంలో స్వేచ్ఛగా తిరిగే అవకాశాలు మృగ్యమైన కాలంలో, ఇంటి బయటకు రాని సాంఘిక కట్టుబాట్ల ఆంక్షల నేపద్యంలో ఉన్నత చదువులు చదివే సాహసం చేయడమే కాకుండా ప్రజా సంబంధాలు అధికంగా ఉండే రాజకీయాల్లోనూ ముందుకు సాగడం సామాన్యమైన విషయమేమీ కాదు. అలా విద్యా వేత్త కావడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్టంలో తొలి మహిళా మంత్రిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారు మాసూమా బేగం. దేశంలో మంత్రి పదవిని



అధిష్టించిన తొలి ముస్లిం మహిళ కూడా ఆమెనే కావడం విశేషం. మాసూమా బేగం (అక్టోబరు 7, 1901 - మార్చి 2, 1990) సంఘ సేవకురాలు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్టంలో తొలి మహిళా మంత్రి. దేశంలో మంత్రి పదవిని అధిష్టిం చిన తొలి ముస్లిం మహిళ కూడా ఆమెనే. హైదరాబాదీ అయిన మాసూమా బేగం చిన్నప్పట్నుంచే సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. మసూమా బేగం 1901, అక్టోబరు 7 న హైదరాబాదులో విద్యావంతుల కుటుంబంలో జన్మించారు. ఆమెకు చిన్నతనం నుండి సంఘ సేవలో ఆసక్తి మెండుగా ఉండేది. మసూమా విద్యాభ్యాసం మహబూ బీయా బాలికల పాఠశాలలో జరిగింది. ఆమె 20 సంవత్సరాల వయసులో 1921లో తల్లి తయ్యబా బేగం మరణించడంతో, తల్లిచే స్థాపించబడిన "అంజుమన్ -ఏ - ఖవాతీన్" అనే జాతీయ మహిళా సంస్థకు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. 1922లో ఆమె ఆక్స్‌ఫర్డులో విద్యను అభ్యసించి స్వదేశానికి తిరిగి వచ్చిన తమ కజిన్ హుసేన్ అలీఖాన్‌ను పెళ్ళి చేసు కున్నారు. అమె భర్త డాక్టర్ హుసేన్ ఆలీ ఖాన్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆంగ్ల శాఖా ధిపతిగా పనిచేశారు. 1927లో హైదరా బాదులో ఏర్పడిన అఖిల భారత మహిళా సంస్థ యొక్క ఆంధ్ర శాఖ కార్యదర్శిగా తరువాత అధ్యక్షురాలిగా పనిచేశారు. తల్లి ద్వారా సరోజనీ నాయుడుతో పరిచయం కలిగిన పరిచయం చిరకాలం నిలిచి పోగా, ఆమె సాహచర్యంతో, 1928లో బొంబాయిలో తొలిసారిగా నిర్వహిం చిన అఖిల భారత మహిళా సదస్సులో ఆమె పాల్గొనడం జరిగింది. హైదరాబాద్ రాష్ట్రంలో 1952లో జరిగిన ఎన్నికల్లో శాలిబండ నియోజకవర్గం నుంచి పోటీ చేసి అసెంబ్లీలో అడుగు పెట్టారు. బూర్గుల రామకృష్ణారావు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాలు విలీనం తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1957లో జరిగిన తొలి ఎన్నికల్లో పత్తర్‌గట్టి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా విధులు నిర్వర్తించారు. 1960 జనవరిలో రాష్ట్ర మలి ముఖ్య మంత్రి దామోదరం సంజీవ య్య ప్రభుత్వంలో మంత్రిగా చేరారు. 1962లో తిరిగి పత్తర్‌ఘట్టి నియోజకవర్గం నుండి పోటీచేసి స్వతంత్ర అభ్యర్థి సలావుద్దీన్ ఒవైసీ చేతిలో ఓటమి చవి చూశారు. ప్రపంచంలో ద్వేషం, అసూయ నిర్మూలించేందుకు ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన సంఘంలో ఆమె సభ్యురాలుగా ఉన్నారు. మసూమా బేగం 1990, మార్చి 2 న హైదరాబాదులో మరణించారు.

# భారత కోకిల సరోజినీ దేవి

దేశం బానిసత్వ, నియంతృత్వ సంకెళ్ళ నుంచీ విముక్తి పొంది స్వతంత్ర్య స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో జీవించాలన్న మహత్తర ఆశయం ఉన్నవారు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారు. అటువంటి వాటిలో పురుషులే కాక, ఏ రంగం లోనూ, తీసిపోరని నిరూపించిన వీరమహిళలు మన దేశంలో చాలా మంది పుట్టారు. అటువంటి వారిలో శ్రీమతి సరోజినీ నాయుడు కూడా ఒకరు. భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన కవయిత్రి . సరోజినీ దేవి 1925డిసెంబరులో కానుపూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు తొలి మహిళా అధ్యక్షురాలు, స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరు కూడా. బెంగాలీయుల ఆడపడుచు, తెలుగు వారి కోడలు.. సరోజినీ పన్నెండో ఏట మద్రాస్ యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమురాలిగా నిలిచి పలువురి ప్రశంసలందుకుంది. 13సంవత్సరంలోనే ది లేడి ఆఫ్ ద లేక్ పేరున 1300 పంక్తుల కవితను ఆరు రోజుల్లో రాసింది. సరోజినీ దేవి చటోపాధ్యాయ హైదరాబాదులో శ్రీమతి సరోజినీ నాయుడు అఘోరనాథ్ ఛటోపాధ్యాయ, వరద సుందరీ దంపతులకు 1879 ఫిబ్రవరి 13న వారి ప్రథమ సంతానంగా ఒక బెంగాలీ బ్రాహ్మణ కుటుంబములో జన్మించింది. తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ తూర్పు బెంగాల్ కు చెందిన గొప్పవిద్యావేత్త, డా.ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందిన మొదటి భారతీయుడు. నిజాం కాలేజీ స్థాపకుడు, శాస్త్రవేత్త, తత్వవేత్త. తల్లి భువనసుందరి దేవి ఒక కవయిత్రి. చిన్నతనం నుంచీ ఆమెకు ఇంగ్లీషు భాషమీద చాలా మక్కువ ఉండేది. ఇంగ్లీషు మాట్లాడాలని ఆమె ఎంతగానో ప్రయత్నిస్తూండేది. ఆ పట్టుదలా, ధ్యేయాలతోనే ఇంగ్లీషు భాషను ఎంతో శ్రద్ధగా అభ్యసించింది. సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్ లో చదువుకుంది. పదకొండో సంవత్సరం వచ్చేసరికి ఆమె అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసింది. ఆ వయసులోనే ఇంగ్లీషులో రచనలు ఆరంభించింది. ఆమె పన్నెండవ ఏట మదరాసు విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ పూర్తి చేయగలిగిందంటే ఆమె చురుకైన తెలివితేటలూ, విద్య యందు ఆమెకు గల భక్తి భావం మనం అర్థం చేసుకోవచ్చు. సరోజినీ పదమూడవ యేట చాలా పెద్ద రచన రచించింది. దానిపేరు సరోవరరాణి. అది పదమూడు వందల పంక్తులతో నిండిన అతి చక్కని రచన. తాను చెప్పదలచుకున్న విషయము ఇతరుల హృదయాలకు హత్తుకుని ఆలోచింపజేసే విధంగా కమ్మని శైలిలో చిన్న తనం నాడే రచనలు ప్రారంభించిన ఆమెలోని ప్రత్యేకతలు గ్రహించిన నిజాం నవాబు ఆమె యందు గల అభిమానంతో ఆమెను విదేశాలకు పంపాలని నిర్ణయించుకుని, ఆమె వివిధ శాస్త్రాలలో పరిశోధన చేసేందుకు ప్రోత్సాహమిస్తూ ఆమెకు ప్రతి సంవత్సరం నాలుగువేల రెండు వందల రూపాయలు విద్యార్థి వేతనంగా ఇచ్చేందుకు కూడా అంగీక రించాడు. సరోజిని కవితలని చదివి, మెట్రిక్యులేషన్లో మొదటి స్థానాన్ని తెచ్చుకున్న ఆమె ప్రతిభని గుర్తించిన హైద్రాబాద్ నిజామ్ ప్రభువు విదేశాల్లో చదువుకి ఉపకార వేతనం ఇచ్చారు. కానీ అనారోగ్య కారణంగా రెండు సంవత్సరాలు విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది. ఆ రెండు సంవత్సరాలు పుస్తక పఠనంలోనే గడిపి అపారమైన జ్ఞానాన్ని సముపార్జించారు.ఆ కాలంలోనే పదహారేళ్ళ వయసులో సరోజినీ పై చదువులకు లండన్ ప్రయాణమై వెళ్ళారు. లండన్లోనే ప్రముఖ కవులైన ఎడ్మండ్ గాస్, ఆర్థర్ సైమన్ల పరిచయం కలిగింది. ప్రథమ కవితా సంకలనం "గోల్డెన్ త్రెష్ హెూల్డ్"లో మూడు ప్రక్రియలూ



ఉన్నాయి. ఆ సంకలనం రూపొందడానికి ఆర్థర్ సైమన్ ముఖ్య కారకులు. ఆర్థర్ సైమన్ ప్రోత్సాహంతో మొదటి కవితా సంకలనం వెలువడింది. 1915 వ సంవత్సరం బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ మహాసభ లకూ, 1916 లో జరిగిన లక్నో కాంగ్రెస్ సభలలో ఆమె పాల్గొనటం జరిగింది. ఆనాటి కాంగ్రెస్ భావాలు చాలా ఆదర్శంగా ఉండేవి. సరోజినీనాయుడు భారత దేశములో గల ముఖ్యమైన, నగర, పట్టణాలు తిరుగుతూ స్వాతంత్ర్యోద్యమ ఉపన్యాసాలిచ్చి, ప్రజలతో భాష విప్లవము వచ్చేందుకు కారకురాలయినది. సరోజినీ నాయుడు1930లో ఉప్పు సత్యాగ్రహంలో మహాత్మాగాంధీతో పాటు పాల్గొన్నది. ఆమె మద్రాసులో చదువుకున్నది. చదువు పూర్తయిన తర్వాత 19 సంవత్సరాల వయసులో ఆయనను కులాంతర వివాహము చేసుకున్నది. కులాంతర వివాహములకు సమాజము చాలా వ్యతిరేకముగా ఉన్న ఆ రోజుల్లో సరోజిని గోవిందరాజులు నాయుడును చట్టము ప్రకారము 1898 డిసెంబర్ 2న మద్రాసులో పెళ్ళి చేసుకున్నది. ఈ వివాహాన్ని కందుకూరి వీరేశలింగం పంతులు జరిపించారు. నాయుడు దంపతులకు నలుగురు పిల్లలు కలిగారు: జయసూర్య, పద్మజ, రణధీర, లీలామణి. ఆమె మొదటి1905లొ కవిత్వం గోల్డెన్ త్రెషోల్డ్ ఇంగ్లీషులో కవిత్వం రాసింది. నైటింగేల్ ఆఫ్ ఇండియాగా ప్రపంచపు ప్రఖ్యాత గడించింది. తర్వాత ది బర్డ్ ఆఫ్ టైం, ది బ్రోకెన్ వింగ్, పాలంక్విన్ బేరర్స్ ఆమె కవితల్లో కొన్ని. జాన పద గేయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన "పాలంకీన్ బియరర్స్" ఉంది. కవికోకిల కవితలలో గేయాలు, గీతాలు, పద్యాలు ఉన్నాయి. పురోగతినీ, స్వచ్ఛమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్య జీవితాలను వాంఛించిన పురుష కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మాదిరిగా స్త్రీయై ఉండి కూడా జాతి విమోచనానికి శాయశక్తులా అహెూరాత్రులు కృషి చేసిన త్యాగ పూరిత కవయిత్రి శ్రీమతి సరోజినీనాయుడనటంలో యే మాత్రము సందేహం లేదు. 1908లో మూసీనదికి వరదలు సంభవించిన సమయంలో చేపట్టిన సేవాకార్యక్రమానికి బ్రిటీష్ ప్రభుత్వం "కైజార్ ఎ హిందూ" స్వర్ణ పతకాన్ని బహుకరించింది. భారతీయ ప్రతినిధిగా 1931 వ సంవత్సరంలో లండన్ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్ కు వెళ్ళింది. క్విట్ ఇండియా ఉద్యమంలో 1942 లో బ్రిటిష్ ప్రభుత్వాన్నెదిరించి ఎన్నో రకాలుగా స్వాతంత్ర్య పోరాటం సాగించిందామె. అందుకు ఫలితంగా అరెష్టు చేయబడి, దాదాపు 1945 వరకు దుర్భర కారాగారవాస జీవితం నవ్వుతూ అనుభవించింది. తండ్రి మరణాంతరం రచించిన విషాద కవితలు ఈమెకు కైసర్-ఇ-హింద్' బంగారు పతాకాన్ని సాధించి పెట్టింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో అతిపెద్ద అప్పటి రాష్ట్రం ఉత్తరప్రదేశ్ కు గవర్నరుగా నియమించ బడింది. హైదరా బాదులో తాను నివసించిన ఇంటికి తన మొదట కవితా సంకలనం పేరునే స్వర్ణ ప్రాంగణంగా" ఎన్నుకొన్నది. ఆమె 1949 మార్చి 2న లక్నోలో మరణించినది. ఈమె జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం 1964 ఫిబ్రవరి 13న ఆమె చిత్రంతో ఒక తపాలబిళ్ళను విడుదల చేసింది. ఆమెపై అభిమానంతో హైదరాబాదులో సికింద్రాబాద్ లో ఒక వీధికి సరోజినీ దేవి రోడ్డు' అని నామకరణం చేసారు. ఈమె పేరున హైదరాబాదులో సరోజినీ కంటి ఆసుపత్రి'ని కూడా స్థాపించారు. ఆమె విలువైన వస్తువులు ఇప్పటికీ సాలార్ జంగ్ మ్యూజియంలోను, జాతీయ పురావస్తు ప్రదర్శనశాల లోనూ భద్రంగా ఉన్నాయి.

# సమాజాన్ని చైతన్యవంతం చేసేది నాటకం.

## నాటక రంగ పురస్కారం స్వీకర్త కొసనం శాంతారావు.

**పాలకొల్లు.మార్చి 1.ప్రజా జ్యోతి. (కొట్టి రామం).** సమాజాన్ని చైతన్యవంతం చేసేది నాటకమని సమాజం ఎట్లా ఉండాలో చూపించేది నాటకమని నాటకం జాగృత స్వప్నమని ప్రముఖ నాటక రచయిత, దర్శకులు, కొసనం శాంతారావు పేర్కొన్నారు. జిల్లా విద్యా చైతన్య సమాఖ్య పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం రాత్రి నిర్వహించిన బుంగ లలిత, మాధవరావు స్మారక నాటక పురస్కారం కార్యక్రమంలో పురస్కార గ్రహీతగా పాల్గొన్న కొసనం కాంతారావు వర్తమాన నాటక రంగం -సవాళ్లు అన్న అంశం పై మాట్లాడుతూ కదిలేది కదిలించేది,నడిచేది నడిపించేది నాటకమని నాటకం సమాజాన్ని పోస్టుమార్టం చేస్తుందని సమాజంలో మూఢాచారాలు, రుగ్మతలను నాటకం ఎత్తిచూపుతోందని ఆయన అన్నారు. నాటకం జీవితాన్ని అనుసరిస్తుందని, నాటకం జీవితాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. ప్రజానాట్యమండలి తన నాటకాలతో కళా ప్రదర్శనలతో సమాజంలో మార్పుకు ఎంతో కృషి చేసిందన్నారు వివిధ కళాపరిషత్తులు, దాతల సహకారంతో రంగస్థలానికి ప్రాధాన్యత పెరుగుతున్నదన్నారు. రంగస్థలం కళాకారులు ముందుగా తాము చైతన్యవంతులై సమాజాన్ని చైతన్యవంతం చెయ్యాలన్నారు. కళాకారులు ఎప్పుడు నిత్య విద్యార్థులుగా ఉండాలన్నారు. 19వ శతాబ్దంలో సమాజం చాలా అంధకారంలోకి వెళ్లిపోయిందని సతీ సహగమనం వంటి అనాచారాలు సమాజంలో ఉన్నాయని అటువంటి వాటిపై పోరాటం చేసిన సమాజ సంస్కర్తలకు నాటకాలు తోడయ్యాయి అన్నారు. సమాజంలో ఎంతోమంది రచయతలు కవులు కళాకారులు పోరాట యోధులు స్ఫూర్తిని చైతన్యవంతాన్ని రగిలించారని చెబుతూ మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానం గీతాలను కొన్ని అయన ఆలాపించారు. ప్రస్తుత జీవన శైలితో మనుషులు యంత్రాల్లా మారిపోతున్నారని మనుషులు యంత్రాలను ఉపయోగించుకోవాలి తప్ప మనుషులే యంత్రాలుగా మారిపోకూడదని ఆయన అన్నారు. ప్రముఖ నాటక రచయిత, నటుడు తాళాబత్తుల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లా విద్యా చైతన్య సమాఖ్య విద్యార్థులకు ఇస్తున్న ప్రోత్సాహంతో పాటు నాటక రంగ పురస్కారం ఇవ్వటం అభినందనీయమన్నారు. పురస్కార దాత, విద్యాచైతన్య సమాఖ్య ఈ పురస్కార ప్రధానాన్ని ఏటా కొనసాగించాలని ఇందుకు పట్టణ నటీ నట సమాఖ్య తోడు ఉంటుందని అన్నారు.సమాజం పురోగతి సాధించడానికి నాటకం అవసరమని అయన అన్నారు. సమాజంలో లోపాలను ఎత్తి చూపడానికి నాటకం ఒక ఆయుధమని నాటకం సమాజాన్ని అలోచింపచేస్తుందని ఆయన పేర్కొన్నారు. నాటకరంగమే ఊపిరిగా బావిస్తూ నాటకారంగానికి 40 ఏళ్లుగా సేవలందిస్తున్న శాంతరావును పురస్కారానికి ఎంపిక కావటం సమంజసనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా విద్యా చైతన్య సమాఖ్య కార్యదర్శి పోలిశెట్టి శ్రీ శ్రీ పురస్కార దాత బుంగ జెస్సీకళ సయుక్తంగా పురస్కార గ్రహీత కొసనం శాంతారావును సన్మానించి ఇరవై వేల రూపాయల నగదును ప్రశాంసాపత్రాన్ని అందచేశారు. మానవహక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి ఏడిద రాజేష్ సమాఖ్య సభ్యులు డి వి వి ప్రసాద్ కె దుర్గా ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.




# పేదల వలసల నివారణకు భూ పంపిణీ అమలు చేయాలి

**బద్వేల్ మార్చి 1( ప్రజాజ్యోతిన్యూస్)** స్థానిక సిపిఎం పట్టణ కార్యాలయం నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ పేదల వలసల నివారణకు భూ పంపిణీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 06 తేదీన బద్వేలులో నిర్వహించనున్న డివిజనల్ స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కడప జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.అన్వేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ భూముల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, స్థానికేతరులు, అనర్హులు, రాజకీయ పలుకుబడి కలిగిన వారికి వందల ఎకరాలు ప్రభుత్వ భూములను అప్పనంగా బినామీ పేర్లతో రెవెన్యూ యంత్రాంగం కట్టబెడుతుందని, స్థానిక పేదలకు ఎకరం భూమి ఇవ్వాలంటే ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ నిర్వహించాలని ఎండ్ల తరబడి కాలయాపన చేస్తున్నదని, గత వైసిపి ప్రభుత్వం ప్రస్తుత టిడిపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల స్థానిక పేదలకు ఎకరం భూమి కూడా దక్కడం లేదు. అందుకనే గ్రామాల్లో వలసలు పెరిగిపోతున్నాయని, గ్రామాల్లో వలసలు నివారించడానికి ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలని, 30 సంవత్సరాల కిందట దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ భూములు పంపిణీ చేశారని, అప్పటినుండి భూములను సాగు చేసుకుంటున్న దళితులకు రైతు భరోసా, పంట నష్టపరిహారం, బ్యాంకులలో ఇన్సూరెన్స్ సౌకర్యం, సబ్సిడీ విత్తనాలతో పాటు భూముల హక్కుల పత్రాలు ఆన్లైన్లో ప్రభుత్వం నమోదు చేయకపోవడం వల్ల భూములు అన్యక్రాంతం అవుతున్నాయని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం దళితుల భూములకు హక్కు పత్రాలు మంజూరు చేసి ,భూముల్లో బోర్లు వేయించి ఆన్లైన్ సౌకర్యం కల్పించాలని, మండల కేంద్రాల్లోని ఇండ్లు లేని నిరుపేదలు ప్రభుత్వ భూముల్లో ఇండ్లు వేసుకొని ఇంటి పట్టా కోసం సంవత్సరాల తరబడి తాహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న నివాసమున్న పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వకపోవడం వల్ల మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. సమస్యల పరిష్కారం కై మార్చి 6వ తేదీ నాడు బద్వేలు పట్టణంలోని ఎన్జీవో హెూం నందు నిర్వహిస్తున్న సదస్సులో గ్రామీణ ప్రాంతాల్లో నివాసమున్న భూమిలేని నిరుపేదలు, జెడ్ హెచ్ డి సి భూములు కలిగిన పేద రైతులు, పట్టాలు లేని నిరుపేదలు పెద్ద ఎత్తున సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కె.శ్రీను, సిపిఎం బద్వేల్ రూరల్ కన్వీనర్ దాసరి వెంకటేష్, సిపిఎం అట్లూరు మండల కన్వీనర్ ఇరగదిండ్ల రమణయ్య, సిపిఎం బద్వేలు పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ కైరున్ బీ, గంప అనంతమ్మ, చెప్పలి సుబ్బరాయుడు, శాఖా కార్యదర్శులు ఊటుకూరు బాలమ్మ, షేక్ మస్తాన్ బీ,కొండయ్య, సభ్యులు గంప సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు,రాధమ్మ,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు భాషకు మకుటాయమైనది "పద్యం"

**రసధుని సభలో అలరించిన**
**సి వి వి సత్యనారాయణ మూర్తి పద్యగానం.**

**పాలకొల్లు. మార్చి 1. ప్రజా జ్యోతి (కొట్టి రామం )** మధుర భాషలకు తలమానికం తెలుగు భాష కాగా తెలుగు భాషకు మకుటాయమైనది "పద్యం" అని విశ్రాంత ప్రధానాచార్యులు చేగొండి వీర వెంకట సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. పాలకొల్లు రసధుని సాహితీ సంస్థ జరిపే నెలవారీ కార్యక్రమాలలో భాగంగా జిన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద శనివారం నిర్వహించిన సాహిత్య సభలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలుగు భాషకు పద్యం ఎంతో వెలుగునిస్తుందని పద్యాలతో సాహిత్యంలోని సౌందర్యాన్ని , సంగీతంలోని మాధుర్యాన్ని శ్రోతలకు ఏకకాలంలో అందిస్తాయని అన్నారు. ప్రపంచ భాషల్లో మధురమైన భాషలు కొన్ని ఉన్నాయని అటువంటి బాషలలో తేనెలొలుకు తెలుగు బాష ఒకటన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు పద్యాలను ఆలాపించి వాటికి వివరణాత్మకమైన భావాలను తెలిపి శ్రోతలను అలరించారు. ప్రాచీన కాలం నుండి నేటి వరకు పలువురు కవులు రచించిన ప్రబోధాత్మకమైన పలు పద్యాలను ఆయన సభలో వినిపించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సభకు అధ్యక్షత వహించిన రసధుని అధ్యక్షులు కొట్టి భాస్కరరావు మాట్లాడుతూ మధుర గాయకునిగా పేరొందిన చేగొండి వీర వెంకట సత్యనారాయణ మూర్తి పలు కార్యక్రమాలలో తమ పద్యగానంతో శ్రోతలను అలరిస్తున్నారని ప్రశంసించారు. తెలుగు భాషలో ఉన్నటువంటి అవధానం వంటి అద్భుతమైన ప్రక్రియలు మరే ఇతర భాషల్లోనూ లేవన్నారు. ప్రపంచీకరణ వలన భాషలు కనుమరుగవుతున్న తరుణంలో తెలుగు భాషను కాపాడుకుంటూ ముందు తరాలకు అందించవలసిన బాధ్యత తెలుగువారిదేనని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సి హెచ్ శివజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు పద్యాలలోని బావాలను గ్రహించి వాటిలోని నీతిని అనుసరించాలన్నారు. వివిధ కవుల వేషధారణతో సభలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను రసధుని సభ్యులు అభినందించారు. ఈ సభలో చేగొండి రంగారావు, యర్రంశెట్టి వెంకట రత్నం, కోలాటి పెద్దిరాజు. సి హెచ్ వామనమూర్తి. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభోత్సవం చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ.



**బద్వేల్ మార్చి 1 (ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణ పరిధిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రామన బోయిన మురళి యాదవ్ వారి శ్రీమతి సునీత గారి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్ మరియు చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పాదాచార్ల దాహార్తి తీర్చటకు సుమారు ఐదు లక్షలు వ్యయంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన రామనబోయిన మురళి యాదవ్ గారిని అభినందించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయకులు. పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి. మిత్తికాల రమణ, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి. కమిటీ సభ్యులు. పలువురు నాయకులు భక్తులు పాల్గొన్నారు,

## మాదిగ అమర వీరులారా జాతి త్యాగదనులారా మీ త్యాగాలను మాదిగ జాతి ఎన్నటికీ మరవదు





**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** ఈ పోరాటాల స్ఫూర్తిని ఎన్నటికీ విడవద్దు మీరు నీకు మరణం లేదు జగతి కాలం ఉన్నంతకాలం సజీవంగా దీవించే ఉంటారు జాతి కోసం ప్రాణాలర్పించిన మీకు పామిడి మండలం ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నటికీ మరువదు అని మండల నాయకులు కొనియాడారు మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం భాగంగా పాల్గొంటూ నేడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవరణంలో నివాళులర్పించి అమరవీరులకు జోహార్ అంటూ నివాళులు అర్పించారు మీరు చిందించిన నెత్తటి చుక్కలు సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించి క్రమంలో సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం సమాజ హితం కోసం మందకృష్ణ మాదిగ గారి సారాథ్యంలో మీ ఆశయాల దారిలో శ్రమిస్తాం భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తామని జిల్లా సీనియర్ సీనియర్ నాయకుడు కుమార్ స్వామి అన్నాడు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పామిడి మండల అధ్యక్షులు నల్లప్ప మాదిగ మాట్లాడుతూ అమరులైన అమర వీరులకు మాదిగ దండోరా ఎన్నటికీ మరువదని అన్నాడు పామిడి మండల ప్రధాన కార్యదర్శి ఎద్దులపల్లి శివ మాట్లాడుతూ అమరత్వం పొందిన పోరాట వీరులకు నా యొక్క ఉద్యమ వందనాలు తెలియజేస్తూ కొనియాడరు ఈ కార్యక్రమంలో ఈ హెచ్ పి ఎస్ నాయకుడు కోయిలదిన్నె సూర్యనారాయణ మాదిగ మీరు చేసిన త్యాగాల వల్ల మాకు ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. పామిడి మండల సీనియర్ నాయకులు మునగల వెంకటేశు బాలరాజు ఎం ఆంజనేయులు రామాంజనేయులు కత్రిమాల తాతయ్య గజరాంపల్లి బద్రినాథ్ గజరాంపల్లి అమరుడైన ప్రభాకర్ కూతురు మౌనిక మరియు అల్లుడు నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో దండోరా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** మాదిగ అమర వీరులారా జాతి త్యాగనీయిలారా మీ త్యాగాలను మాదిగ జాతి ఎన్నటికీ మరువదు. మీపోరాటాల స్ఫూర్తిని ఎన్నటికీ విడవదు మీకు మరణం లేదు జగతి ఉన్నంతకాలం సజీవంగా ఉంటారు. జాతి కోసం ప్రాణాలర్పించిన మీకు పామిడి మండలం ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నటికీ మరువదని కొనియాడారు. శనివారం మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం లోభాగంగా నేడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించి అమరవీరులకు జోహార్లు అంటూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మీరు చిందించిన నెత్తటి చుక్కలు సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించే క్రమంలో సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం మందకృష్ణ మాదిగ సారాథ్యంలో మీ ఆశయాల దారిలో శ్రమిస్తాం భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తామని గుంతకల్లు నియోజకవర్గం సునీత గారు పామిడి సీనియర్ మండల అధ్యక్షులు లాలప్ప గారు మండల యూత్ లీడర్ జై భీమ్ రాజేష్ మండల ఉపాధ్యక్షుడు ఇల్లూరు సురేష్ వైటి చెరువు సీరియా నాయకుడు హరిచంద్ర గారు కార్యక్రమంలో మాట్లాడుతూ అమరత్వం పొందిన పోరాట వీరులకు మాయొక్క ఉద్యమ వందనాలు తెలియజేస్తున్నామన్నారు. మీ త్యాగాలు నేటి తరానికి, నేటి పోరాటాలు రేపటి భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మాదిగల ఐక్యత మరింత బలోపేతం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో తదితర మాదిగ దండాల నాయకులు కార్యకర్తలు శ్రేణులు పాల్గొన్నారు.

# పొందూరు లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన





- గత నెల ఫించన్ అందుకోని 9 మంది లబ్దిదారులు
- డోర్ టు డోర్ వెళ్ళి కారణాలు తెలుసుకున్న కలెక్టర్
- గ్యాస్ బిల్లుపై అదనపు వస్సూళ్లపై మహిళల పిర్యాదు
- ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్

ఏజెన్సీ లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశం

నివేదిక అందించాలని డి.ఎస్. ఓ కు ఆదేశాలు జారీ

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దిన కర్ పుండ్కర్ శనివారం నాడు అకస్మాత్తుగా పర్యటించారు.. ఈ పర్యటనలో భాగంగా ముందుగా గత నెల ఫించన్లు అందుకోని 9 మంది లబ్ధిదారుల వివరాలను ,కారణాలను డోర్ టు డోర్ వెళ్ళి పరిశీలించారు. గత నెల ఎందుకు ఫించన్ అందుకో లేదో కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు ఫించన్ దారులు అందుబాటులో లేకపోవడం వల్లన ఫించన్ అందుకోలేదని ఈ సందర్భంగా స్థానికులు తెలిపారు. ఈ



సమయంలో పలువురు మహిళలు గ్యాస్ డెలివరీ చేసే బాయ్స్ అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎంత వసూలు చేస్తున్నారని కలెక్టర్ మహిళలను అడగగా రూ.870 నుండి 880 వసూలు చేస్తున్నారని తెలిపారు.గ్యాస్ ధర తెలుసా అని కలెక్టర్ అడుగగా తెలియదని చెప్తూ తమ సెల్ ఫోన్లో బిల్లుకు సంబంధించిన మేసేజ్ ను చూపించారు. రూ. 829 కి బదులు అదనంగా రూ. 41 నుండి రూ. 51 వరకు వసూలు చేస్తున్నట్లు ఆయన గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే డి.ఎస్. ఓ కు ఫోన్ చేసి పొందూరు లో గల ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ బిల్లు కంటే అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని తక్షణమే గ్యాస్ ఏజెన్సీ లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ప్రత్నామ్యాయ చర్యలు చేపట్టాలని తెలిపారు. బిల్లు కంటే అదనంగా ఒక్క రూపాయి కూడా ఇవ్వవలసిన అవసరం లేదని మహిళలకు ఈ సందర్భంగా స్వప్నిల్ దిన్ కర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మన్మథ రావు , ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం , ఈ. ఓ మోహన్ బాబు ,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారిక వారోత్సవాలు..

మహిళగా పుట్టినందుకు గర్వపడాలి..

అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్..




**బాపట్ల జిల్లా మార్చి 1:- (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** మహిళ ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో "ఉమెన్ హెల్ప్ డెస్క్" ఏర్పాటు చేశామని అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ విద్యార్థినిలకు తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా పోలీస్ అధికారులు మార్చి 1 నుండి 8 వ తేది వరకు మహిళ సాధికారిక వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నారు. అందులో భాగంగా బాపట్ల పట్టణ పోలీసులు స్థానిక కాపు కల్యాణ మండపంలో శనివారం రక్తదాన, వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మహిళ లేకుండా సృష్టి లేదన్నారు. మహిళగా పుట్టినందుకు గర్వపడాలని విద్యార్థునిలకు, మహిళలకు తెలిపారు. ప్రతి ఒక్క మహిళ చదువుకోవాలని సూచించారు. చదువు వల్ల విజ్ఞానం పెంపొందుతుందన్నారు. విద్యార్థినిలు తమ తల్లి దండ్రులను గౌరవించాలని, వారి సూచనలను పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని లింగ వివక్షతకు తావులేకుండా లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే ప్రచారాలను, మహిళా సాధికారతకు సంబంధించిన కార్యక్రమాలను మార్చి 1 నుండి మార్చి 08 వ తేది వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నామన్నారు. న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కుల సాధన కోసం సుమారు 18 వేల మంది మహిళా కార్మికులు నిర్వహించిన వీరోచిత పోరాటానికి గుర్తుగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగ జరుపుకుంటామన్నారు. 1975 న ఐరాస మార్చి 8ని 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'గా ప్రకటించిందన్నారు. మహిళలకు రక్షణ కల్పించేందుకు, వారి సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం విస్తృతమైన చర్యలను తీసుకుంటుందన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో మహిళల ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేకంగా "ఉమెన్ హెల్ప్ డెస్క్" ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో మహిళా పోలీస్ అధికారి ఉంటారని వారికి మహిళలు స్వయంగా వెళ్లి ఫిర్యాదు అందజేసి వారి సమస్యలను స్వేచ్ఛగా తెలుపవచ్చునన్నారు. వారు ఆ సమస్యను సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చట్టపరిధిలో బాధిత మహిళకు న్యాయం చెయ్యడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ సమస్యలను చెప్పుకోవడానికి అవమానంగా భావించే మహిళలు "సఖి వన్ స్టాప్ సెంటర్" ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. స్త్రీ శిశు సంక్షేమ, పోలీస్, వైద్య, న్యాయ శాఖలకు సంబందించిన మహిళా అధికారులు ఇందులో ఉంటారన్నారు. వారు సమస్యను విని ఆ సమస్య ఏ శాఖ పరిధిలోకి వస్తుందో ఆ శాఖ అధికారులను సంప్రదించి చట్ట పరిధిలో సమస్య పరిష్కరిస్తారన్నారు. మహిళలకు ఏదైనా సమస్య వస్తే వారికి అండగా ఉంటూ ఆశ్రయం కల్పించడం కూడా జరుగుతుందన్నారు. "సఖి వన్ స్టాప్ సెంటర్" హెల్ప్ లైన్ నెంబర్ 181కు కాల్ చేసి వారి సహాయాన్ని పొందవచ్చునన్నారు. బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో "సఖి వన్ స్టాప్ సెంటర్" ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, ఏ.ఆర్ డిఎస్పీ విజయ సారథి, బాపట్ల టౌన్, రూరల్, రూరల్ సర్కిల్ సీఐ లు రాంబాబు, శ్రీనివాసరావు, హరికృష్ణ లు ఆర్.ఐ మౌలుద్దీన్, ఏఆర్ ఎస్ఐ శ్రావ్య, డాక్టర్ త్రివేణి, డాక్టర్ మౌనిక, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉషా రాణి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బిఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# సాగునీరు అందించాలి.ఎపి కౌ. రై.సం. డిమాండ్






**పోడూరు, మార్చి 1,ప్రజాజ్యోతి న్యూస్.** వెంటనే సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్ములూరు తూర్పు కాలువ పరిదిలోని రావిగొప్పు, నాగుల గుంట, రాయప్ప నగర్ లో ఆయన శనివారం పర్యటించి వరి చేలను పరిశీలించారు. ఈసందర్బంగా రామాంజనేయులు మాట్లాడుతూ సాగునీరు అందక పంట పోలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే పూర్తి స్థాయిలో సాగునీరు అందిఃచాలని సమస్యను అధికారులు పరిశీలించాలని కోరుతూ ఇరిగేషన్ డి.ఇ, జే.ఇ దృష్టికి తీసుకెళ్లారు. కనీసం పంటకు ఎరువులు వేసే పరిస్థితి లేదన్నారు. సారవ పంటకు నక్కల కాలువ మునకతో దాళ్వా పంట లేటుగా సాగుచేశారన్నారు. తక్షణమే సాగునీరు ఇవ్వకపోతే పంట ఎండిపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సాగునీరు విడుదల చేయాలని, ఇంజన్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని, కిందనుండి వంతు కట్టాలని ఆధికారులను డిమాండ్ చేశారు. ఇరిగేషన్ జే.ఇ. స్పందించి పంటపొలాల వద్దకు వచ్చి రైతులతో మాట్లాడారన్నారు. వెంటనే పూర్తి స్థాయిలో సాగునీరు ఇచ్చేలా తగు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌలురైతులు శీలం నాగేశ్వరరావు, రాపాక వెంకటేశులు, గోగులమండ ఫిలీఫ్, కండెల్లి విఘ్నేశ్వరుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పావనిగా గ్రాడ్యుయేట్ పట్టా

అభినందనలు తెలిపిన అనకాపల్లి విజయలక్ష్మీ,శ్రీనివాసరావు దంపతులు




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు పట్టణానికి చెందిన బాయి పావని మహారాజా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ఎం.బి.బి.ఎస్ పూర్తి చేసుకుని గ్రాడ్యుయేట్ పట్టా పొందింది. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా నెల్లిమర్ల లో మిమ్స్ కాలేజ్ లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో తన కుటుంబ సభ్యుల మధ్య డాక్టర్ పావనిగా పట్టాను అందుకుంది. ఈ మేరకు తన అత్తా మామలు అయినటువంటి పొందూరు మాజీ సర్పంచ్ , టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, అనకాపల్లి శ్రీనివాసరావు రావు , భర్త సోమశేఖర్ ఆమెకు హార్దిక శు భాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో ఇటువంటి ఉన్నతమైన చదువులు మరెన్నో అభ్యసించి ,భావి తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాక్షించారు. సమాజంలో వైద్య వృత్తికి ఉన్నతమైన స్థానం ఉందని,అన్ని వృత్తుల్లో కల్లా వైద్య వృత్తి ఉత్తమమైనదని అన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వీరితోపాటు పొందూరు నాగవంశం కుల సభ్యులు , పలు పార్టీ నేతలు ,బంధు మిత్రులు పావనికి అభినందనలు తెలియజేశారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పాత పట్నం మరియు సీది గ్రామాల్లో పరిశీలిస్తున్న ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు...



**పాతపట్నం మార్చి 01, ప్రజా జ్యోతి న్యూస్** పశు పోషకులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తమ పశువులకు తప్పనిసరిగా వేయించుకోవాలని, పాతపట్నం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు పిలుపునిచ్చారు. మండలంలో పాతపట్నం మరియు సిది గ్రామాలలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నుండి ఐదు మాసాల వయసు ఉన్న దూ డ ల నుండి అన్ని పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని కోరారు. చిన్న దూడలకు ఒక నెల తర్వాత మళ్లీ బూ స్టర్ డోసు వేయించుకోవాలని చెప్పారు. పాతపట్నం మరియు మెలియాపుట్టి మండలాల్లో 28400 పశువులకు ఈ టీకాలు ఈనెల 30వ తారీకు వరకు వేయ నున్నట్లు చెప్పారు .ఈ టీకాలు వేయడానికి రెండు మండలాల్లో ఏడు బృందాలు తిరగనున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి ముందస్తుగా టీకాలు కార్యక్రమం గురించి చెప్పడం జరుగుతుందని, కనుక పశు పో షకులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సహాయ సంచాలకులు కోరుతున్నారు గాలి కుంటు వ్యాధి వలన మన పాల ఉత్పత్తులు మరియు పశు ఉత్పత్తులు ఎగుమతి చేసుకోవడానికి అవకాశం లేకుండా పోతుందని, అట్టివ్యాధిని అరికట్టడానికి భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకోసారి ఈ టీకాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆర్యవేక్షణలో పశు వైద్య సిబ్బంది గుణాలమ్మ ,విజయ్ కుమార్, నారాయణ ,రామ్మోహన్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా కిషోర్ బాలికల చే సైకిల్ ర్యాలీ..



**పాతపట్నం మార్చి01,ప్రజా జ్యోతి న్యూస్..** మార్చి 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరపబడు అంతర్జాతీయ మహిళావారోత్సవాలు సందర్భంగా పాతపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలీకలచే సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐడిపిఓ విమలారాణి మాట్లాడుతూ : మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తే సమాజ అభివృద్ధి సాధ్యపడుతుందని హిళలు అన్ని రంగాల్లో నైపుణ్యత సాధించి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సమాజంలో స్త్రీ, పురుషులు ఒకటేనని వారి మధ్య వ్యత్యాసం ఉండకూడదని.మహిళలు అబలలు కాదు సబలలు అని మహిళలు అన్ని రంగాలలో కూడా ముందుండి అవకాసములను అంది పుచ్చుకొని అభివృద్ధి పథంలో పయనించాలిని ఐసిడిఎస్ సిడిపిఓ టి విమలారాణి తెలియచేజారు. ఈ కార్యక్రమంలో సిఐడిపిఓ టి.విమలరాణి,సూపర్వైజర్ జి.అనురాధ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైకుంఠరావు అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం. మార్చి 1వ తేది నుండి 8వ తేది వరకు వారోత్సమలు నిర్వహిస్తామని తెలియచేసారు..

## ఉన్నత పాఠశాల నాడు నేడు రికార్డుల పరిశీలన



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గత పి.ఎం.సి చైర్మెన్ నాడు నేడు పనులు చేపట్టిన హేమలత పనులలో అవినీతి , తనకు బిల్లులు చెల్లించకపోవడం పై ఉన్నత అధికారులకు పిర్యాదు చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శనివారం నాడు ఏపీఈడబల్యూడివో అధికారులు డి.ఈ కె రాములు , ఏ.ఈ సాయి కిరణ్ రికార్డులను పరిశీలించారు. గతంలో జరిగిన నాడు నేడు పనులకు సంబంధించిన ఖర్చుల రికార్డులు , తీర్మాణకు ,బ్యాంకు చెక్కు లను పరిశీలించారు. ఈ మేరకు రికార్డులలో పలు లోపాలను గుర్తించారు. కొన్ని తీర్మాణాల కాపీ లలో హేమలత సంతకాలలో తేడాని గుర్తించారు. పెయింటింగ్ లో బకాయి ఉన్న ఇవ్వలేదని పిర్యాదు చేశారని దీనిపై అధికారులకు నివేదిక అందిస్తామన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి..
ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ వీక్షణ సమావేశం..
త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి..
అధికారులను ఆదేశించిన కలెక్టర్..



**బాపట్ల, మార్చ్1 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వేసవి దృష్ట్యా జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో అన్ని మండల స్థాయి ఇంజనీరింగ్ అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు.త్రాగునీటి సమస్య వలన జిల్లాలో ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కృష్ణ కెనాల్ నుండి మార్చి 7వ తేదీ వరకు నీటి సరఫరా ఉంటుందన్నారు. అదేవిధంగా నాగార్జునసాగర్ కెనాల్ నుండి మార్చి 15వ తేదీ వరకు నీరు విడుదల అవుతుందని ఆయన తెలిపారు. వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను ఈనెల 7వ తేదీ నాటికి నీటితో నింపి నిండుకుండలా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈనెల 7వ తేదీన సాయంత్రం నాటికి ట్యాంకుల నీటి సామర్థ్యం, నీటితో నింపిన లెక్కలను నివేదిక రూపంలో అందజేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలోని ట్యాంకుల వివరాలను ఎస్. ఇ ఆర్ డబ్ల్యూఎస్, పట్టణ ప్రాంతంలోని ట్యాంకుల వివరాలను బాపట్ల మున్సిపల్ కమిషనర్ నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. ట్యాంకులలో నీటి నిల్వలు తగ్గితే ఎప్పటికప్పుడు వాటిని నీటితో నింపాలని ఆయన సూచించారు. అన్ని ట్యాంకులలో 100 శాతం నీరు నిల్వ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరా లో పైపుల లీకేజీలు పర్యవేక్షించి వాటిని సరిచేయాలన్నారు. ఎక్కడా కూడా నీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి సాంద్రత, క్లోరినేషన్ పరీక్షించుకోవాలన్నారు. జిల్లాలో నీటిని తరలించుటకు కావలసిన నీటి ట్యాంకులు విషయంలో ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా నీటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా నీటి సమస్య ఏర్పడినట్లు తెలిసిన యెడల వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్, అధికారులను హెచ్చరించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎప్పటికప్పుడు నీటి సరఫరా వివరాలు తెలుసుకొని వాటిని సరి చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వీక్షణ సమావేశం ద్వారా రేపల్లె, చీరాల మున్సిపల్ కమిషనర్లు,అన్ని మండల ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి..
బాపట్లలో పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..





**బాపట్ల, మార్చి1 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్లలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాపట్ల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రానికి ఆయన చేరుకుని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని వివిధ గదులను పరిశీలించారు.కేంద్రంలో 357 మంది విద్యార్థులను కేటాయించగా, హాజరు, గైర్హాజర్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. 349 మంది విద్యార్థులు హాజరుకాగా, 8 మంది గైర్హాజరైనట్లు ప్రధాన ఆచార్యులు, కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 10,357 విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉందన్నారు. 36 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరిగాయన్నారు. తొమ్మిది వేల 927 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని కలెక్టర్ చెప్పారు. మిగిలిన 430 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ప్రశాంత వాతావరణంలో తొలిరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ పి గ్లోరియా, తహసిల్దార్ సలీమా, కళాశాల ప్రధానాచార్యులు జి కోటేశ్వరరావు, సి ఎస్ టి.భవాని, తదితరులు ఉన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళి..



**నూజివీడు, మార్చి1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నూజివీడు పట్టణంలో చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో ఎమ్మార్పీఎస్ నాయకులు సానుభూతిపరులు, మరియు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి తమ్ముంద్రు రుద్రయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరులైన వారికోసం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాటేనుపాడు గ్రామ సర్పంచ్ గారైన గద్దల మోహన్ రావు, మరియు జిల్లా ఎమ్మార్పీఎస్ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు కంకట వెంకటేశ్వరరావు, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మలుగుమటి రమేష్, టిడిపి నాయకులు ముండ్లపూడిరామారావు, కారుమంచి రాజు,ఫకీర్, సాయిల్ రమేష్,కొడవటి భాస్కరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ర్యాలీ..



**ఏలూరు, మార్చి1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏలూరులో ర్యాలీ నిర్వహించారు. మార్చి ఒకటి నుంచి 8వ తేదీ వరకు మహిళా దినోత్సవ వారోత్సవాలను నిర్వహణలో భాగంగా ఏలూరు అమీనా పేటలో ఉన్న ఉన్న సురేష్ చంద్ర బహుగుణ పోలీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది తో నిర్వహించిన ర్యాలీకి ఏలూరు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు ఎం సూరి చందర్రావు రావు జండా ఊపి ప్రారంభించారుఈ సందర్భంగా సూర్య చంద్రరావు మాట్లాడుతూసమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకం. విద్య, ఉద్యోగం, పారిశ్రామిక రంగాల్లో మహిళలు ముందుకు రావడం ద్వారా సమాజం మరింత పురోగమిస్తుంది. లింగ సమానత్వాన్ని సాధించడమే మహిళా దినోత్సవ ప్రధాన ఉద్దేశం అన్నారు. యువత ఈ మార్పుకు నడిపించే శక్తిగా ఉండాలి అని పేర్కొన్నారు.

## సూర్యలంకలో స్వచ్ఛ బీచ్ కార్యక్రమం..

సముద్ర తీరంలో వ్యర్థాలను తొలగించిన ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి విద్యార్థులు..
విద్యార్థులతో మమేకమైన ఎమ్మెల్యే వేగేసిన..





**బాపట్ల, మార్చి1 (ప్రజా జ్యోతి జిల్లా స్టాప్ రిపోర్టర్)** బాపట్ల మండలం సూర్యలంక లో స్వచ్ఛ సూర్యలంక బీచ్ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం కె.వి.ఆర్, కె.వి.ఆర్ అండ్ ఎం.కె.ఆర్ కాలేజీ ఎన్ఎస్ఎస్, ఎన్ సీసీ విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సూర్యలంక బీచ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సముద్ర తీరంలో ఉన్న వ్యర్థాలను విద్యార్థులతో కలిసి శుభ్రం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయ సాధన కోసం స్వచ్ఛ బాపట్ల కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు,కాలేజీ సిబ్బంది మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలకు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపాలకు తావు లేదు

నిర్మాణ పనుల వద్ద అధికారుల పర్యవేక్షణ ఉండాలి
ఎప్పటికప్పుడు క్వాలిటీ కంట్రోల్ నివేదికను అందించాలి
అధికారులకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న రోడ్ల నిర్మాణలలో నాణ్యతా లోపాలకు తావు లేదని జిల్లా కలెక్టర్ స్వప్ని ల్ దిన్ కర్ పుండ్కర్ ఆదేశించారు.పొందూరు మండలకేంద్రంలో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రోడ్డు నిర్మాణల వద్ద అధికారుల పర్యవేక్షణ ఎందుకు ఉండటం లేదని పి.ఆర్ డి.ఈ చంద్రశేఖర్ ను ప్రశ్నించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , పి.ఆర్ సిబ్బంది లేకుండా నిర్మిస్తున్న రోడ్లలో నాణ్యత లేకపోతే ఎవరు భాద్యులని అధికారులను ప్రశ్నించారు. నిర్మాణాల పై క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని తెలిపారు. కాకర్ల నర్సింగ్ హెూమ్ నుండి కనకాల వీధి వరకు నిర్మించిన నూతన సీసీ రోడ్డు నాణ్యతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ తో పాటు డి.ఈ చంద్ర శేఖర్ , ఎంపిడిఓ.మన్మథ రావు , ఈ. ఓ మోహన్ బాబు,ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం , ఏ.పి. ఓ పైల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## అదనపు వసూళ్ల పై డి.ఎస్. ఓ విచారణ



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** మండల కేంద్రంలో వినియోగదారుల నుండి గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు వసూలు చేస్తున్న అదనపు చార్జీలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి.ఎస్. ఓ జి సూర్యప్రకాష్ విచారణ జరిపారు. ఫించన్లు పంపిణీ కు వచ్చిన జిల్లా కలెక్టర్ కు పలువురు మహిళలు అదనపు గ్యాస్ వసూళ్లపై పిర్యాదు చేయగా ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ తక్షణమే విచారణ జరిపించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మూగోడు గారి వీధిలో ఆయన విచారణ చేపట్టారు. విచారణ లో భాగంగా గ్యాస్ డెలివరీ బాయ్స్ రూ. 829 కు బదులు 880 వసూలు చేస్తున్నట్లు మహిళలు అధికారులకు తెలిపారు. దీంతో తహసీల్దార్ కార్యాలయంలో గ్యాస్ ఏజెన్సీ సిబ్బందిని విచారించారు. తమకు 14 ఏళ్లుగా ఎటువంటి జీతాలు ఇవ్వడం లేదని అదనపు వసూళ్ళే తమకు ఆదాయమని డెలివరీ బాయ్స్ విచారణలో తెలిపారు. దీనిపై లేబర్ అధికారులకు పిర్యాదు చేసినట్లు తహసీల్దార్ వెంకటేష్ పేర్కొన్నారు. అనంతరం గ్యాస్ కార్యాలయాన్ని పరిశీలించారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ...

సెల్ ఫోన్లు స్మార్ట్ వాచ్ లు అనుమతి లేదు..
-ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.. ఎఎస్ పి విటలేశ్వర్...





**బాపట్ల జిల్లా మార్చి 1:-( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ బాపట్ల పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు విధులలో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు పరీక్షా కేంద్రాలకు చుట్టుపక్కల ఉండే జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్ లను పరీక్షలు జరిగే సమయంలో మూసివేయడం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ తెలిపారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రాలలోకి పంపడం జరిగిందన్నారు. సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమన్నారు. జిల్లాలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఏటువంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ శాఖ ఆదేశాలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ హెచ్చరించారు.

# జిల్లాలో త్రాగునీటి సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు..

జిల్లా కలెక్టర్ ప్రశాంతి..

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులకు కలెక్టర్ దిశ నిర్దేశం..

త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ అంశాలపై అధికారులతో, కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్..



**రాజమహేంద్రవరం, మార్చి1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మరో 10 , 15 రోజుల్లో వాతావరణ మార్పులు, వడగాలులు విచే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో త్రాగునీరు సరఫరా విధానం లో ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. శనివారం కలక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిఅధికారులుసిబ్బంది తో వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా, పారిశుధ్యం నిర్వహణా, తదితర అంశాలపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా విధానం లో ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఎస్ నిర్వహణా వ్యవస్థ తో వాటికీ అనుసంధానం చేపట్టే పనులన్నీ సమాంతరంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 180 హ్యాండ్ బోర్ పంపులని మరమ్మత్తులు చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. పారిశుధ్య నిర్వహణా, సురక్షితమైన – స్వచ్ఛమైన నీరు మరియు పారిశుద్ధ్య సేవలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కలుషిత నీటి ద్వారా సంక్రమించే కలరా వ్యాధి, శారీరకంగా సంక్రమించే కాలేయాన్ని ప్రభావితం చేసే వ్యాధి అతిసారం, టైఫాయిడ్, ఇన్ఫెక్షన్ తదితర వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే శుద్ధమైన త్రాగునీరు సరఫరా చెయ్యాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్ చిన్న రాముడు, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్డీవోలు, ఇతర జిల్లా , డివిజన్ మండల గ్రామ స్థాయిలోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఫలాలు వారికే అంకితం..

మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పలివెల..

ఉద్యమం కోసం ప్రాణత్యాగం చేసిన మాదిగ వీరులకు ఘన నివాళి..



**ఆచంట, మార్చి1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఎస్సీ వర్గీకరణ ఉద్యమం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులైన మాదిగ వీరులకు ఎమ్మార్పీఎస్ సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలాలను అంకితం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) జిల్లా అధ్యక్షులు పలివెల పైడియ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాదిగ అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. ఆచంట నియోజకవర్గం మార్టేరు సెంటర్లో మార్టేరు టౌన్ అధ్యక్షుడు ఉండ్రాజ వరపు సురేష్అధ్యక్షాన శనివారం మాదిగ అమరవీరులకు ఘన నివాళి అర్పించే కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెస్పి జిల్లాఅధ్యక్షులు పలివెల పైడియ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు ఏబిసిడిలుగా వర్గీకరణ చేసి ఎస్సీల్లో ఉన్న 59 కులాలకు సమానంగా పంచాలని 1994 లోఈద్ ముడి గ్రామంలో 20 మందితో స్థాపించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఈనాటికి 30 సంవత్సరాలు ప్రయాణంలో అమరులైన అమరవీరులు దామోదర్ నర్సింలు, భారతక్క ఇలా 11మంది ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రయాణంలో అమరులు అయినట్లు గుర్తు చేశారు. వీరు త్యాగాలు వృధా కాకూడదని మాదిగఅమరవీరులకు ఎమ్మార్పీఎస్ సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలాలని అంకితం చేసి ప్రతి సంవత్సరం మార్చి ఒకటో తారీఖున ప్రతి గ్రామంలోనూ మాదిగ అమరవీరులకు నివాళులర్పించాలని పలివెల పిలుపునిచ్చారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చిన్నబాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలని ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని ఉద్యమంలో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు తొత్తరమూడీ శ్రీనివాస్ మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు కనపాల పెద్దిరాజుమాదిగ, చదలవాడ మాణిక్యాలరావు మాదిగ,ఉందుర్తినాగరాజు మాదిగ,ఉండ్రాజవరపుసత్తిపండు చదలవాడ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## రౌతులపూడి లో ముద్రగడ పర్యటన

అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్



**పత్తిపాడు నియోజకవర్గ** వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కి రౌతులపూడి గ్రామం లో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. రౌతులపూడి మండలం ఎస్. పైడిపాల గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు రాయి చిన్నబ్బాయి ఇటీవల కాలంలో మరణించడంతో ముద్రగడ గిరిబాబు చిన్నబ్బాయి కుటుంబాన్ని పరామర్శించి చిన్నాబ్బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. చిన్నబ్బాయి కుమారుడు ఎంపీటీసీ రాయి వెంకటలక్ష్మి ప్రసాద్ ను పరామర్శించి ఓదార్చారు వైసీపీ కార్యకర్తలు ను, అభిమానులు ను ముద్రగడ గిరిబాబు ఆత్మీయంగా కలిసి రౌతులపూడి మండలం తో ఉన్న అనుబంధాన్ని ప్రజలతో ఉన్న పరిచయాలు గుర్తు చేశారు. యోజకవర్గంలో వైసిపి పార్టీకి పూర్వ వైభవం తేవడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు

## ఉత్సవమూర్తులతో అన్నవరం కొండ పులకించిన వేళ..



**అన్నవరం మార్చ్ 1( ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ )** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం లో సత్యనారాయణ స్వామి తిరుచి సేవా శనివారం స్వామి అమ్మవార్ల తిరుచి సేవ ఘనంగా నిర్వహించారు ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆలయ అర్చకులు సుందరంగా అలంకరించి తిరుచి వాహనంపై వేద పండితులు మంత్రోచ్చారణతో మంగళ వాయిద్యాల నడుమ తూర్పు రాజ గోపురం చుట్టూ ఉత్సవమూర్తులను ప్రదక్షణ చేయించారు తిరుచి సేవా కార్యక్రమంలో వేద పండితులు ఆలయ అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఒకటో తారీకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న .. ఆర్డిఓ పి గ్లోరియా..



**బాపట్ల జిల్లా మార్చి 1 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ లోని నంది రాజు తోట ఎస్.టి.కాలనీలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం లో బాపట్ల ఆర్డీవో పి. గ్లోరియా. పాల్గొన్నారు అనంతరం పెన్షన్దారులను కుశల ప్రశ్నలు వేసి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు పెన్షన్ సకాలంలో మీకు అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రవీణ రాణి పాల్గొన్నారు

## ఉత్సవమూర్తులతో అన్నవరం కొండ పులకించిన వేళ..



**అన్నవరం మార్చ్ 1( ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ )** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం లో సత్యనారాయణ స్వామి తిరుచి సేవా శనివారం స్వామి అమ్మవార్ల తిరుచి సేవ ఘనంగా నిర్వహించారు ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆలయ అర్చకులు సుందరంగా అలంకరించి తిరుచి వాహనంపై వేద పండితులు మంత్రోచ్చారణతో మంగళ వాయిద్యాల నడుమ తూర్పు రాజ గోపురం చుట్టూ ఉత్సవమూర్తులను ప్రదక్షణ చేయించారు తిరుచి సేవా కార్యక్రమంలో వేద పండితులు ఆలయ అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ మద్ది స్వామివారికి వైభవంగా కళ్యాణకృతువు..

ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకం..



**జంగారెడ్డిగూడెం, మార్చి 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద శనివారం ఆలయ ముఖ మండపంపై శ్రీ స్వామివారి ఉత్సవమూర్తికి అర్చక స్వాములు పంచామృత అభిషేకం నిర్వహించారు. శ్రీస్వామివారి జన్మనక్షత్రమైన పూర్వభాద్రా నక్షత్రం సందర్భంగా ఆలయ అష్టోత్తరమండపముపై ప్రత్యేక పూలతో అలంకరించిన వేదికపై శ్రీస్వామివారిని, అమ్మవార్లను ఆసీనులను చేసి, అర్చక స్వాములు శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఆలయ సిబ్బంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. శ్రీస్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్వీ. చందన తెలిపారు.

## కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉంటాం

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలకు ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. మండలంలో ఓమ్మంగి, రాచపల్లి గ్రామాల్లో గిరిబాబు పర్యటించి వైసిపి కార్యకర్తలను కలిశారు. రాచపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో రోడ్ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించి యోగక్షేమాలును అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులు మెరుగైన వైద్యం అందించేలా వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తానని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వంలో కష్టాలే మిగిలాయన్నారు. నియోజకవర్గంలో ప్రజలు పడుతున్న సమస్యలను తెలుసుకోవడానికి త్వరలోనే అన్ని గ్రామాల్లో పర్యటిస్తానని గిరిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బదిరెడ్డి గోవింద్, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, సారిపల్లి గంగరాజు, ఒమ్మి రమణ తదితరులు పాల్గొన్నారు.

## జువ్వల వారి వివాహ వేడుకలో.. మురళిరాజు..



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామం చెందిన జువ్వల అబ్బాయి కుమారుడు వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబు పోకనాటి వెంకటేశ్వరరావు యాళ్ల ఏసు ముడదా ఏసు జువ్వల ముసలయ్య సామ్యూల్ భాస్కర్ రాపా అప్పన్న ఇంటి వీర్రాజు రాపా రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## రామకృష్ణ జయంతి సందర్భంగా చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శన...



**బాపట్ల జిల్లా మార్చ్ 1:-( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రామకృష్ణ జయంతి సందర్భంగా బాపట్ల ఎంజీ రోడ్డు లో రామకృష్ణ భక్త సమాజం వారు వైష్ణవి కూచిపూడి నృత్య నాట్యాలయం వారిచే శనివారం ఘనంగా కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కుమారి వైష్ణవి, శాన్వి, శిరీష, అక్షర, పావని, వేదిత, జయకృష్ణ, ప్రణతి, తేజశ్రీ, సంతోషి చక్రితా, దీక్షిత, భవిత, పావని లు నృత్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు భక్తులు మొదలగు వారు పాల్గొన్నారు

## ఉచిత కుట్టు శిక్షణ పొందిన రెండు వేల మంది

# మహిళలకు సర్టిఫికేట్స్ ప్రధానోత్సవం

హైదరాబాద్

ఉచిత కుట్టు శిక్షణ పొందిన రెండు వేల మంది మహిళలకు సర్టిఫికేట్స్ ప్రధానోత్సవలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.. మంత్రి పొన్నం ప్రభాకర్ హజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా సంధ్య రెడ్డి 200 మంది తో ప్రారంభమై రెండు లక్షల పైగా శిక్షణ ఇచ్చారువారికి అభినందనలు. స్కూల్ యూనిఫాం లకు సంబంధించి ప్రభుత్వం ఒక పాలసి తీసుకుంది మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫాం కుట్టడానికి ఇవ్వడం జరిగింది. గతంలో ప్రైవేట్ వ్యక్తులకు ఉండేది ఉపాధి కల్పించడం కోసమే మహిళలకు ఇవ్వడం జరిగింది. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు మహిళా సంఘాల ద్వారా ఉపాధి కల్పించుకోవాలి కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళలు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుంది. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తుంది. మహిళా సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తుంది అదనంగా వెయ్యి బస్సులు ఆర్టీసీ కొనుగోలు చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తుంది. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్, రెండు లక్షల రైతు రుణమాఫీ,



సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర వాటిని అమలు చేస్తున్నాం. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అందిస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. పస్త మైనార్టీ సంక్షేమ ద్వారా మైనార్టీలకు కుట్టు మిషన్లు ప్రభుత్వం అందిస్తుంది. రాబోయే కాలంలో అన్ని వర్గాలకు కమిషన్ల ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగా రెడ్డి ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, టీజీఎల్ ఎల్ఎల్ సి, ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరెట్ చేయాలి

కరీంనగర్

నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూడిఐడి కార్డు దరఖాస్తు. సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ లు యూ.డి.ఐ.డి జనరేట్ చేయాలి. శనివారం నుంచి నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల జారీ. యూ.డి.ఐ.డి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడుతాయి. సోలార్ విద్యుత్ ప్లాంట్ల డి.పి.ఆర్. లను తయారు చేయాలి. యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సెర్ఫ్ సిఈఓ. ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని సెర్ఫ్ సీఈవో దివ్యదేవరాజన్ అన్నారు. శనివారం సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. సెర్ఫ్ సి ఈ ఓ దివ్యదేవరాజన్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అంధులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28,2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను




మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని సి ఈ ఓ సూచించారు. వ్యవసాయ న్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు.

# ప్రభుత్వ వైఫల్యమే ఘటనకు కారణం

నాగర్ కర్నూల్

ఎస్ ఎల్ బి సి టన్నెల్లో ఉన్నత అధికారుల ప్రభుత్వా నిర్లక్ష్యం వల్లే సర్వంగంలో సంఘటన చోటు చేసుకుందని శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద బిజెపి శ్రేణులు శాసనసభ్యులు సందర్శించి టన్నెల్ వద్ద సంఘటనకు సంబంధించి ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారి ప్రసన్న వివిధ ఏజెన్సీల అధికారులతోకలసి పరిశీలించారు. అనంతరం పలు విషయాలను ఎన్ఆర్ఎఫ్ అధికారి శాసన సభ్యులకు టీబీఎం మిషన్ పూర్తిగా ధ్వంసం అయిందని సంఘటన ప్రాంతంలో చిక్కటి బురదలో మూడు మీటర్ల లోతులో మృతదేహాలు ఉన్నట్టు తద్వారా సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నామని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభాపక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఈ సొరంగంలో దుర్ఘటన చోటు చేస్తుందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా సాయక చర్యలను వేగవంతం చేసి మృతదేహాలను వెలికి తీయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.




పూర్తిగా ఈ ఘటన మంత్రుల బాధ్యత రహితం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే సొరంగం లోపల మృతి చెందారని వ్యాఖ్యానించారు. అదేవిధంగా సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ టన్నెల్లో కూరుకుపోయిన టీబీఎం మిషన్ శకలాలు చిక్కటి బురద మృతులకు తీయడానికి పెద్ద సవాలుగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో సొరంగంలో ఇలాంటి సంఘటనలు పున్నారావతం కాకుండా చర్యలు చేపట్టి పనులు ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు పాయల్ శంకర్, ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, పైడి రాజేష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి నాయకులు మంగ్యా నాయక్, ప్రముఖ కవి, వాగ్గేయ కారుడు, రాష్ట్రనాయకుడు మండి కారి బాలజీ,గంగి శెట్టి నాగరాజు,శ్రీను నాయక్,రంగినేని రవీందర్,బలమురి జానకి, ఉమ్మడి నల్గొండ మహబూబ్నగర్ జిల్లాల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరంలో 200 కి.మి. సొరంగం తవిన వారు..

పదేళ్లలో ఎస్ఎస్బిసిలో 20 కి.మి.లు టన్నెల్ ఎందుకు తవ్వలేదు.

గత పదేళ్లలో ఎస్ఎల్బిసి పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఈ ఘటన జరిగేది కాదేమో.

హరీష్ రావును ప్రశ్నించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.



నాగర్‌కర్నూల్

ఎస్ఎల్బిసి ప్రమాదంలో చిక్కుకుపోయిన వారిని వెలికి తీసేందుకు టన్నెల్ బోరింగ్ మిషన్‌ను కట్టింగ్ చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మనుషులు ఆనవాళ్లు ఉన్నచోట తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. 5–8 మీటర్ల మట్టి దిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కనిపించాయని.. మరో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోందని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో మొత్తం 11 విభాగాల వాళ్లు పని చేస్తున్నారని పేర్కొన్నారు.పనులు వేగంగా జరగటం లేదని విమర్శిస్తున్నకొందరికి లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలియదని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరంలో 200 కి.మి. సొరంగం తవ్వామని అంటున్న హరీశ్ రావు.. పదేళ్లలో ఎస్ఎస్బిసిలో 20 కి.మి.లు టన్నెల్ ఎందుకు తవ్వలేదు అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎస్ఎల్బిసి పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఈ ఘటన జరిగేది కాదేమో అని ఆయన అన్నారు. గల్లంతైన వారి ఆచూకీ మరికొద్ది గంటల్లోనే లభించే అవకాశం ఉందని తెలిపారు.

## కమిషనర్ సీరియస్ వార్నింగ్

హైదరాబాద్



సివిల్ తగాదాలు సెటిల్ మెంట్లకు పాల్పడితే ఉపేక్షించం.కానిస్టేబుల్ నుంచి ఏసీపీ వరకు అందరిపై నిఘా,నెలలో ఏసీపీ ఐదుగురు ఇన్‌స్పెక్టర్‌లపై క్రమశిక్షణ చర్యలు. హైదరాబాద్ సిటీ పోలీస్ స్టేషన్‌లలో సివిల్ పంచాయతీలు చేసినా కాసుల కోసం కేసులను పక్కదారిపట్టించి సెటిల్‌మెంట్లకు పాల్పడినా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హెచ్చరించినట్లు తెలిసింది. కమిషనరేట్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏసీపీల వరకు ప్రతి అధికారి పై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఇటీవల విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు ఎదుర్కోడమే కాకుండా మహిళా పోలీసులపట్ల అసభ్యంగా మాట్లాడిన బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌హెచ్‌వో డీఐ,లపై బదిలీ వేటు వేశారు. ఒకరిని ట్రాఫిక్ విభాగానికి మరొకరిని మరో పోలీస్ స్టేషన్ డీఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ శ్రీధర్, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు.


## అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలి

హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటికి మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ల శారద, మహిళా కార్పొరేషన్ ఛైర్ పర్సన్ బండ్రు శోభారాణి, తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్పర్సన్ వెన్నెల, తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్పర్సన్ అలేఖ్య పుంజాల తదితరులు హజరయ్యారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన, స్పెషల్ కమిషనర్ బీ షఫీ ఉల్లా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణ, మహిళా సాధికారత కోసం కొత్తగా తీసుకోబోయే కార్యక్రమాలపై చర్చ జరిగింది. పలు రాష్ట్రాల్లో మహిళా సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు.

## త్వరలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తొగుట



మండలంలోని సొసైటీ కార్యాలయంలో చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా సొసైటీ ముందుకు సాగుతుందని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల కేంద్రంలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గత ఏడాది ప్రారంభించి ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. అలాగే ఈ ఏడాది కూడా పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగానే అధికారులు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేసారు.తొగుట మండలం తో పాటు చుట్టుపక్కల మండలాల రైతులు పొద్దుతిరుగుడు ధాన్యాన్ని ఇక్కడికి తీసుకువచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులెవరు ప్రైవేటు వ్యాపారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసే వరకు వేచి ఉండాలని సూచించారు.గత సంవత్సరం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులందరూ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించినట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తే రైతుల పక్షాన సొసైటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి,మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



# షుగర్ ఉన్నవాళ్లు దొండకాయ తింటే ఏమౌతుందో తెలుసా?

ఈ కూరగాయ తింటే తెలివితేటలు తగ్గిపోతాయని, బుద్ధి మందగిస్తుందని, మతిమరుపు వస్తుందని చాలా మంది భావిస్తుంటారు. అందుకే తల్లిదండ్రులు సైతం ఈ కూరగాయను పిల్లలకు పెట్టడానికి ఇష్టపడరు. అయితే ఇలాంటి అపోహలను నమ్మవద్దని పోషకాహార నిపుణులు అంటున్నారు. పైగా దొండకాయతో ఆరోగ్య ప్రయోజనాలు సైతం పుష్కలంగా ఉన్నాయని చెబుతున్నారు. ఆయుర్వేదంలో కూడా దొండకు చాలా ప్రాధాన్యత ఉందని చెబుతున్నారు. అన్ని కూరగాల్లో దొండకాయ కూడా ఒకటి. కానీ, ఈ దొండ కాయ తినాలంటే మాత్రం చాలా మంది మూతి తిప్పేసుకుంటుంటారు..ఎందుకంటే.. ఈ కూరగాయ తింటే తెలివితేటలు తగ్గిపోతాయని, బుద్ధి మందగిస్తుందని, మతిమరుపు వస్తుందని చాలా మంది భావిస్తుంటారు. అందుకే తల్లిదండ్రులు సైతం ఈ కూరగాయను పిల్లలకు పెట్టడానికి ఇష్టపడరు. అయితే ఇలాంటి అపోహలను నమ్మవద్దని పోషకాహార నిపుణులు అంటున్నారు. పైగా దొండకాయతో ఆరోగ్య ప్రయోజనాలు సైతం పుష్కలంగా ఉన్నాయని చెబుతున్నారు. ఆయుర్వేదంలో కూడా దొండకు చాలా ప్రాధాన్యత ఉందని చెబుతున్నారు. దొండకాయలో ఫైబర్, విటమిన్ బి1, బి2, బి3, బి6, బి9, విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దొండకాయను మధుమేహానికి ఔషధంగా ఉపయోగిస్తారు. ఇందులో యాంటీ–అడిపోజెనిక్ ఏజెంట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు వారానికి ఒకసారి దొండ తినడం లేదా దాని ఆకుల రసం తాగడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. అంతే కాదు బరువు తగ్గాలనుకునే వారికి దొండ కాయ తీసుకోవడం చాలా మంచిది. ఇందులో స్థూలకాయాన్ని నిరోధించే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. అలాగే జీవక్రియ రేటును పెంచుతుంది. ఐరన్ లోపంతో బాధపడేవారు దొండ తినడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. అంతేకాదు.. దొండకాయలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో థయామిన్ కూడా ఉంటుంది. దొండ కార్బోహైడ్రేట్లను గ్లూకోజ్‌గా కూడా మారుస్తుంది. దీని వల్ల జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. ఇది అల్సర్, గ్యాస్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. దొండ తింటే మగత, మెంటల్ రిటార్డేషన్ సమస్యలు వస్తాయని అంటుంటారు. నిజానికి, దొండ ఆహారంలో తీసుకోవడం వల్ల నాడీ వ్యవస్థను బలపరుస్తుందని, అల్జీమర్స్ వంటి లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

# తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఎన్ని లాభాలో తెలుసా..?



తమలపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తమలపాకు నీరు తాగడం వల్ల అజీర్ణం, గ్యాస్ సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. తమలపాకు నీరు జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. తమలపాకులతో తయారుచేసిన నీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఎన్ని లాభాలో తెలుసా..? ఆయుర్వేదంలో తమలపాకు ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందింది. తమలపాకులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. ఈ ఆకుల్లో విటమిన్ సి, థయామిన్, నియాసిన్, రైబోఫ్లావిన్, కెరోటిన్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. తమలపాకులను నమలడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే, తమలపాకులను నీళ్లలో వేసి మరిగించి తీసుకోవడం వలన మన శరీరానికి మరింత మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. తమలపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తమలపాకు నీరు తాగడం వల్ల అజీర్ణం, గ్యాస్ సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. తమలపాకు నీరు జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. తమలపాకులతో తయారుచేసిన నీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి నియంత్రించబడుతుంది, ఇది మధుమేహ రోగులకు ప్రయోజనకరం. తమలపాకు నీరు శరీరాన్ని విషరహితం చేస్తుంది, చర్మాన్ని ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది. ఈ నీటిని తాగడం వల్ల కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది, దాని శోథ నిరోధక లక్షణాలు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. తమలపాకును వేడి నీటిలో మరిగించి తాగడం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది. తమలపాకులు నోటి నుండి దుర్వాసనను తొలగించడంలో సహాయపడతాయి, దంతాలను మెరిసేలా చేస్తాయి.

# డ్రై ఫ్రూట్స్ నానబెట్టి తింటున్నారా?



ముఖ్యంగా గ్యాస్, అజీర్తి సమస్యలు దరిచేరవని అంటున్నారు. రాత్రంతా నీళ్లలో నానబెట్టిన నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. వీటితో ఆక్సిడేటివ్ స్ట్రెస్ కూడా తగ్గుతుందని వివరిస్తున్నారు. సాధారణ గింజల కంటే నానబెట్టిన గింజల్లో కేలరీల సంఖ్య కాస్త ఎక్కువగానే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రెండిట్లో పోషకాలు అన్నీ సమానంగానే ఉన్నా.. నానబెట్టిన గింజలతో లాభం కాస్త ఎక్కువగానే ఉంటుందని తెలిపారు. డ్రై ఫ్రూట్స్ ఇవి ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో మనందరికీ తెలిసిందే.. ఐతే ఈ గింజలను నానబెట్టుకుని తింటే ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు రెట్టింపవుతాయంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాము. బాదం పప్పులను నానబెట్టి తింటే మన శరీరానికి పోషకాలను గ్రహించే శక్తిని కలిగిస్తాయి. గుమ్మడి గింజలను రాత్రంతా నానబెట్టుకుని తింటే అందులోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి అందుతాయి. నానబెట్టిన డ్రై ఫ్రూట్స్‌ను తీసుకోవడం వల్ల శరీరం వేగంగా పోషకాలను గ్రహిస్తుందని నిపుణులు అంటున్నారు. నివేదిక ప్రకారం.. ఇంకా పచ్చి వాటితో పోలిస్తే నానబెట్టిన గింజలు తీసుకోవడం వల్ల తేలికగా జీర్ణం అవుతాయని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా గ్యాస్, అజీర్తి సమస్యలు దరిచేరవని అంటున్నారు. రాత్రంతా నీళ్లలో నానబెట్టిన నట్స్?లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. వీటితో ఆక్సిడేటివ్ స్ట్రెస్ కూడా తగ్గుతుందని వివరిస్తున్నారు. సాధారణ గింజల కంటే నానబెట్టిన గింజల్లో కేలరీల సంఖ్య కాస్త ఎక్కువగానే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రెండిట్లో పోషకాలు అన్నీ సమానంగానే ఉన్నా.. నానబెట్టిన గింజలతో లాభం కాస్త ఎక్కువగానే ఉంటుందని తెలిపారు. నీళ్లను పీల్చుకున్న గింజల్లో రుచి ఎక్కువగానే ఉంటుందని అనేక అధ్యయనాల్లో తేలిందని పేర్కొన్నారు. బాదం, ఎండు ద్రాక్ష, వాల్?నట్, జీడిపప్పు, పిస్తా వంటి వాటిని నానబెట్టి తీసుకోవడమే ఉత్తమమని వివరిస్తున్నారు.

# వెల్లుల్లి ఖాళీ కడుపుతో తినండి.. డయాబెటిస్ సహా ఈ వ్యాధులన్నీ పరార్..!



వెల్లుల్లి పేరు వినగానే మనకు తెల్లటి తొక్కతో కూడిన బలమైన వాసన, రుచి కలిగిన మసాలా దినుసులు గుర్తుకు వస్తాయి. వెల్లుల్లిని శతాబ్దాలుగా భారతీయ వంటకాలలో ఉపయోగిస్తున్నారు. కానీ, వెల్లుల్లి రుచితో పాటు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని మీకు తెలుసా. ఆయుర్వేదంలో వెల్లుల్లిని శక్తివంతమైన ఔషధంగా పరిగణిస్తారు. ఇది శరీరాన్ని లోపలి నుండి ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా మీరు దీన్ని పచ్చిగా, ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటుంటే అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చునని చెబుతున్నారు. పచ్చి వెల్లుల్లి గుండెకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గిస్తుంది. బిపిని నియంత్రిస్తుంది. వెల్లుల్లిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, సల్ఫర్ సమ్మేళనాలు గుండెను బలపరుస్తాయి. దీని రెగ్యులర్ వినియోగం గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. పచ్చి వెల్లుల్లి గుండెకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గిస్తుంది. బిపిని నియంత్రిస్తుంది. వెల్లుల్లిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, సల్ఫర్ సమ్మేళనాలు గుండెను బలపరుస్తాయి. దీని రెగ్యులర్ వినియోగం గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీర రోగనిరోధక శక్తిని కూడా బలపరుస్తుంది. ఇందులో ఉండే యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు శరీరానికి వ్యాధులతో పోరాడే శక్తిని ఇస్తాయి. ఇది జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. పచ్చి వెల్లుల్లి కడుపును శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇది కడుపులో గ్యాస్, ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల శరీరంలోని విష వ్యర్థాలు తొలగిపోతాయి. పచ్చి వెల్లుల్లి మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ సమ్మేళనం ఇన్సులిన్‌ను నియంత్రిస్తుంది. ఇది డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. పచ్చి వెల్లుల్లి బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇది జీవక్రియను పెంచుతుంది. ఇది కేలరీలను బర్న్ చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. వెల్లుల్లి తినడం వల్ల ఆకలిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది అతిగా తినే అలవాటును తగ్గిస్తుంది. బరువును నిర్వహిస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరం లోపలి నుండి విషాన్ని తొలగిస్తుంది. వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరం నుండి హానికరమైన రసాయనాలను తొలగిస్తాయి. కణాలు దెబ్బతినకుండా నిరోధిస్తాయి. తద్వారా వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి.

బిజినెస్

## యూపీఐ లావాదేవీల్లో ఎన్నడూ లేనంత జోరు



భారతదేశంలో 2016లో చేసిన నోట్ల రద్దు తర్వాత తీసుకొచ్చిన యూపీఐ పేమెంట్లు రోజురోజుకూ ప్రజాదరణ పొందుతున్నాయి. భౌతిక డబ్బు వినియోగాన్ని పరిమితం చేసేలా ఆర్‌బీఐ తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తుంది. ప్రతి రోజూ వేలల్లో యూపీఐ ట్రాన్స్‌యాక్షన్లు జరుగుతున్నాయంటే వీటి వృద్ధి అర్థం చేసుకోవచ్చు. అయితే గత నెల అంటే జనవరి 2025లో యూపీఐ లావాదేవీలు భారీగా పెరిగాయి. జనవరిలో యూపీఐ లావాదేవీలు 16.99 బిలియన్లను అధిగమించాయని, వీటి విలువ రూ.23.48 లక్షల కోట్లను అధిగమించిందని ఇటీవల ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. గతంలో కంటే భిన్నంగా జనవరి 2025లో లావాదేవీలు నమోదయ్యాయని పేర్కొంది. 2023-24 సంవత్సరం యూపీఐ లావాదేవీలు నెలనెలకూ మెరుగుపడుతున్నాయని వివరించింది. భారతదేశ డిజిటల్ చెల్లింపు వ్యవస్థకు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) మూలస్తంభంగా ఉంది. దేశవ్యాప్తంగా 80 శాతం రిటైల్ చెల్లింపులు యూపీఐ ద్వారా జరుగుతున్నాయంటే యూపీఐ క్రేజ్‌ను అర్థం చేసుకోవచ్చు. 2023-24 సంవత్సరానికి మొత్తం యూపీఐ లావాదేవీల పరిమాణం 131 బిలియన్లను దాటింది. అలాగే వీటి విలువ రూ.200 లక్షల కోట్లను దాటింది. యూపీఐ వాడుకలో సౌలభ్యం, భాగస్వామ్య బ్యాంకులు, ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్‌ల పెరుగుతున్న నెట్‌వర్క్‌తో కలిపి దేశవ్యాప్తంగా మిలియన్ల మంది వినియోగదారులు యూపీఐను రియల్-టైమ్ చెల్లింపులకు సంబంధించిన ప్రాధాన్యత మోడ్‌గా మార్చిందని నిపుణులు చెబుతున్నారు. జనవరి 2025 నాటికి 80కి పైగా యూపీఐ యాప్‌లు, 641 బ్యాంకుల ద్వారా ఈ స్థాయి యూపీఐ లావాదేవీలు సాధ్యమయ్యాయని వివరిస్తున్నారు. 2025 జనవరి వరకు మొత్తం యూపీఐ లావాదేవీల్లో పీపుల్ టు మర్చంట్ (పీ2ఎం) లావాదేవీలు 62.35 శాతం ఉన్నాయి. అలాగే పీ2పీ లావాదేవీలు 37.65 శాతం ఉన్నాయని ఆర్థిక శాఖ తెలిపింది. 2025 జనవరిలో పీ2ఎం లావాదేవీల సంఖ్య 62.35 శాతానికి చేరుకుంటే ఈ లావాదేవీల్లో 86 శాతం రూ. 500 కంటే చిన్న మొత్తాలే ఉన్నాయని తెలిపింది. తక్కువ విలువ చెల్లింపులకు కూడా యూపీఐ పని చేస్తుందనే నమ్మకం ప్రజల్లో కలగడం వల్లే ఈ లావాదేవీలు పెరిగాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## చివరి త్రైమాసికంలో భారత జిడిపి వృద్ధిరేటు 6.2 శాతం



2024- 25 సంవత్సరం చివరి త్రైమాసికం (అక్టోబర్ - డిసెంబర్)లో భారత వాస్తవ జిడిపి వృద్ధిరేటు 6.2 శాతం మేర నమోదైందని శుక్రవారం స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వశాఖ అధికారిక డేటా తెలిపింది. జులై - సెప్టెంబర్ త్రైమాసికం కంటే చివరి త్రైమాసికం (అక్టోబర్ - డిసెంబర్)లోనే ఎక్కువ జిడిపి వృద్ధిరేటు నమోదైంది. రెండో త్రైమాసికంలో 5.6 శాతం వృద్ధిరేటు నమోదైతే.. చివరి త్రైమాసికంలో 6.2 శాతం మేర నమోదైంది. అయితే ఆర్‌బిఐ ఈ త్రైమాసికంలో 6.8 శాతం మేర జిడిపి వృద్ధి రేటు నమోదు కావొచ్చని అంచనా వేసింది. ఆర్‌బిఐ అంచనా కంటే తక్కువగానే జిడిపి నమోదైంది. ఇక 2024-25 సంవత్సరానికి వాస్తవ జిడిపి వృద్ధిరేటు 6.6 శాతం మేర నమోదు కావొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. జనవరి - మార్చి త్రైమాసికంలో 7.2 శాతం జిడిపి వృద్ధి చెందుతుందని ఆర్‌బిఐ అంచనా వేసింది.

### ఎగుమతుల్లో ఆ పరిశ్రమ రికార్డులు..

# ఐదేళ్లల్లో 40 శాతం వృద్ధి



చిన్నపిల్లలకు ఆడుకునే బొమ్మలు అంటే ఓ ఎమోషన్. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ఇష్టాన్ని కాదు అనలేక వెరైటీ బొమ్మలను కొనుగోలు చేస్తూ ఉంటారు. గతంలో మన దేశంలో దొరికే చాలా వరకు బొమ్మలు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్నవే. అయితే క్రమేపి దేశంలో బొమ్మల తయారీ రంగం బాగా విస్తరించింది. దిగుమతి చేసుకునే స్థితి నుంచి ఎగుమతులు చేసే స్థాయికు వెళ్లింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశ బొమ్మల పరిశ్రమ బలమైన వృద్ధి సాధిస్తుందని పేర్కొంది. త్వరలో భారత్ ప్రపంచ బొమ్మల మార్కెట్‌లో ఎక్కువ వాటాను స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. 2032 నాటికి 179.4 బిలియన్ల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. భారతదేశంలోని బొమ్మల పరిశ్రమలో పెరిన నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం కారణంగా నాణ్యమైన బొమ్మల తయారీలో భారత్ తన మార్క్ వేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2023లో దాదాపు 1.5 బిలియన్ల డాలర్ల విలువైన భారతీయ బొమ్మల మార్కెట్ ప్రభుత్వం నుంచి గణనీయమైన విధాన మద్దతును పొందింది. 2025-26 కేంద్ర బడ్జెట్ బొమ్మల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించడం ద్వారా ఈ రంగం వృద్ధికి భారతదేశ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అర్థం చేసుకోవాలని నిపుణులు వివరిస్తున్నారు.

బొమ్మల తయారీ రంగంలో క్లస్టర్ అభివృద్ధిని పెంచడం, నైపుణ్యాలను పెంపొందించడం, బలమైన తయారీ పర్యావరణ వ్యవస్థను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుని కేంద్రం బొమ్మల పరిశ్రమకు ప్రత్యేక రాయితీలను ఇస్తుంది. 'మేడ్ ఇన్ ఇండియా' బ్రాండ్ కింద అధిక-నాణ్యత, వినూత్నమైన, స్థిరమైన బొమ్మలను ఉత్పత్తి చేయడంపై దృష్టి కేంద్రీకరించేలా కేంద్రం చర్యలు తీసుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ విధానాల కారణంగా దేశీయంగా బొమ్మల తయారీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాయని నిపుణులు పేర్కొంటున్నారు. 2020లో క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ (క్యూసీఓ) అమలు బొమ్మలకు కఠినమైన నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించింది. ఫిబ్రవరి 2020లో దిగుమతి సుంకాలను 20 శాతం నుంచి 60 శాతానికి, మార్చి 2023లో 70 శాతానికి పెంచింది. ఈ చర్యలు దేశీయ ఉత్పత్తిని పెంచడంతో పాటు బొమ్మల దిగుమతులను గణనీయంగా తగ్గించాయి. 2018-19 ఆర్థిక సంవత్సరలో 304 మిలియన్ల డాలర్ల నుంచి2023-24 ఆర్థిక సంవత్సరానికి కేవలం 65 మిలియన్ల డాలర్లకు తగ్గాయి. అంటే 79 శాతం తగ్గుదలను నమోదైంది. ఇక ఎగుమతులు 40 శాతం పెరిగి 109 మిలియన్ల డాలర్ల నుంచి నుండి 152 మిలియన్ల డాలర్లకు పెరిగాయి.

## 28 ఏళ్ళలో అతిపెద్ద పతనం.. 5నెలల్లో రూ.91.13 లక్షల కోట్లు ఆవిరి..!



భారత స్టాక్ మార్కెట్ పతనం కారణంగా దేశ పెట్టుబడిదారులే కాదు, ప్రపంచ పెట్టుబడిదారులు కూడా ఆందోళన చెందుతున్నారు. నిజానికి, అక్టోబర్ నుండి మార్కెట్ కఠినమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ దూకుడుకు కట్టడి సంకేతాలు కనిపించడం లేదు. ఫిబ్రవరి నెల కేవలం 28 రోజులు మాత్రమే అయినప్పటికీ, ఈ 28 రోజుల్లో పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ నుండి దాదాపు రూ.41 లక్షల కోట్లు కోల్పోయారు. ఫిబ్రవరి చివరి ట్రేడింగ్ రోజు అంటే శుక్రవారం(ఫిబ్రవరి 28), భారత స్టాక్ మార్కెట్‌లో భారీ అమ్మకాలు కనిపించాయి. ఉదయం ట్రేడింగ్‌లోనే నిఫ్టీ, సెన్సెక్స్ తీవ్ర క్షీణతను నమోదు చేశాయి. నిఫ్టీ 50 పాయింట్లు పడిపోయి 22,433 వద్ద దిగువన ప్రారంభమైంది. ఆపై 400 పాయింట్లకు పైగా పడిపోయి, ఇంట్రాడే కనిష్ట స్థాయి 22,120ని తాకింది. అదే సమయంలో, సెన్సెక్స్ 74,201 స్థాయిలో ప్రారంభమైంది. తరువాత ఇంట్రాడేలో కనిష్ట స్థాయి 73,173 ను తాకింది. చివరికి 1,400 పాయింట్లకు పైగా క్షీణతను నమోదు చేసింది. బ్యాంక్ నిఫ్టీ కూడా 48,437 వద్ద దిగువన ప్రారంభమైంది. ఆపై ఇంట్రాడేలో 48,078 కనిష్ట స్థాయిని తాకి 1.30 శాతం పడిపోయింది. భారత స్టాక్ మార్కెట్ పతనం గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. భారత స్టాక్ మార్కెట్ 28 సంవత్సరాలలో అతిపెద్ద పతనాన్ని చూస్తోంది. పంచక్ 5 రోజులు అయినప్పటికీ, స్టాక్ మార్కెట్ గత 5 నెలలుగా ఈ పంచక్‌ను ఎదుర్కొంటోంది. స్టాక్ మార్కెట్లో ఈ గందరగోళం గత ఏడాది అక్టోబర్ నెల నుండి కొనసాగుతున్నప్పటికీ, ఫిబ్రవరి నెల స్టాక్ మార్కెట్‌కు మృత్యుఘోషగా మారింది. ఫిబ్రవరి నెలలోనే దాదాపు రూ.41 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. జనవరి 31న బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,24,02,091.54 లక్షల కోట్లు. ఫిబ్రవరి నెల 28 రోజుల్లో మధ్యాహ్నం 1.15 గంటల వరకు రూ.40,80,682.02 కోట్ల నష్టం వాటిల్లింది. గణాంకాలను పరిశీలిస్తే, జనవరి నెలలో రూ.17,93,014.9 లక్షల కోట్ల నష్టం సంభవించింది. డిసెంబర్‌లో పెట్టుబడిదారులు రూ.4,73,543.92 లక్షల కోట్లు నష్టపోయారు. నవంబర్ గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు దాదాపు రూ.1,97,220.44 లక్షల కోట్ల లాభం ఆర్జించిన ఏకైక నెల ఇదే.

స్పోర్ట్స్

# చెలరేగిన సౌతాఫ్రికా బౌలర్లు.. అఫ్గన్ ఆశలు గల్లంతు! సెమీస్‌కు బవుమా బృందం



ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో సౌతాఫ్రికా బౌలర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఆది నుంచే బట్లర్ బృందానికి చుక్కలు చూపించి... స్వల్ప స్కోరుకే పరిమితం చేశారు. 38.2 ఓవర్లలోనే ఇంగ్లండ్ బ్యాటర్ల ఆట కట్టించి 179 పరుగులకే ఆలౌట్ చేశారు. తద్వారా అఫ్గనిస్తాన్ సెమీస్ ఆశలపై నీళ్లు చల్లిన ప్రొటిస్ బౌలర్లు.. సౌతాఫ్రికా సెమీ ఫైనల్ బెర్తును అనధికారికంగా ఖరారు చేశారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో గ్రూప్-'బి' ఆఖరి లీగ్ దశ మ్యాచ్‌లో సౌతాఫ్రికా ఇంగ్లండ్‌కు చేదు అనుభవాన్ని మిగిల్చింది. కరాచీలో శనివారం నాటి ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా.. పేసర్ మార్కో యాన్సెన్ టాపార్డర్‌ను కుప్పకూల్చాడు.

**ఆకాశమే హద్దుగా**

ఓపెనర్లు ఫిల్ సాల్ట్(8), బెన్ డకెట్(24), వన్‌డౌన్ బ్యాటర్ జేమీ స్మిత్(0)ల వికెట్లను యాన్సెన్ తన ఖాతాలో వేసుకున్నాడు. మిగతా వాళ్లలో పేస్ బౌలర్ వియాన్ ముల్డర్ ప్రమాదకర బ్యాటర్ జో రూట్(44 బంతుల్లో 37)ను అద్భుత రీతిలో బౌల్డ్ చేయడంతో పాటు.. టెయిలెండర్లు జోఫ్ ఆర్చర్(31 బంతుల్లో 25), ఆదిల్ రషీద్(2)లను పెవిలియన్‌కు పంపాడు. ఇక స్పిన్నర్ కేశవ్ మహరాజ్ హ్యారీ బ్రూక్(19), కెప్టెన్ జోస్ బట్లర్(21)ల రూపంలో రెండు కీలక వికెట్లు దక్కించుకోగా.. పేసర్ కగిసో రబడ జేమీ ఓవర్టన్(11) వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో 38.2 ఓవర్లలో కేవలం 179 పరుగులు మాత్రమే చేసి ఇంగ్లండ్ ఆలౌట్ అయింది. ఇదిలా ఉంటే.. గ్రూప్-'బి' నుంచి ఆస్ట్రేలియా ఇప్పటికే సెమీ ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. అయితే, రెండో బెర్తును సౌతాఫ్రికా దాదాపు ఖాయం చేసుకున్నా.. టెక్నికల్‌గా అఫ్గనిస్తాన్ కూడా.. ఈ మ్యాచ్‌కు ముందు రేసులో ఉంది. సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో ఇంగ్లండ్ ముందుగా బ్యాటింగ్ చేసి 300 పరుగులు చేయడం సహా.. ప్రొటిస్‌ను కనీసం 207 పరుగుల తేడాతో ఓడించాలి.

**హష్మతుల్లా బృందానికి నిరాశే**

అప్పుడే అఫ్గనిస్తాన్ ఆశలు సజీవంగా ఉంటాయి. అయితే, సౌతాఫ్రికా బౌలర్లు హష్మతుల్లా బృందం ఆశలను ఇలా అడియాసలు చేశారు. కాగా గ్రూప్-'బి'లో భాగంగా సౌతాఫ్రికా తొలుత అఫ్గనిస్తాన్‌తో తలపడి ఏకంగా 107 పరుగుల తేడాతో చిత్తు చేసింది. తద్వారా భారీ నెట్ రన్‌రేటు(o2.140) సాధించింది. ఈ క్రమంలో తమ తర్వాతి ఆస్ట్రేలియాతో ఆడాల్సిన మ్యాచ్ వర్షం రద్దైనా ప్రొటిస్ జట్టు పటిష్ట స్థితిలోనే నిలిచింది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా- అఫ్గనిస్తాన్ మధ్య శుక్రవారం నాటి మ్యాచ్‌లో గెలిచిన జట్టు గ్రూప్-బి నుంచి సెమీస్ చేరే అవకాశం ఉండగా.. వరుణుడి వల్ల ఈ మ్యాచ్ కూడా అర్ధంతరంగా ముగిసింది. ఈ క్రమంలో అప్పటికే రెండు పాయింట్లు(ఇంగ్లండ్‌పై గెలుపొంది) కలిగి ఉన్న ఆసీస్.. నిన్నటి మ్యాచ్ రద్దైన కారణంగా మరో పాయింట్ సాధించింది. తద్వారా గ్రూప్-బి నుంచి సెమీస్ చేరిన తొలి జట్టుగా నిలిచింది. ఇదిలా ఉంటే.. గ్రూప్- ఎ నుంచి భారత్, న్యూజిలాండ్.. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను చిత్తు చేసి సెమీస్ బెర్తులు ఖరారు చేసుకున్నాయి.

సౌతాఫ్రికా- ఇంగ్లండ్ మ్యాచ్ ఇన్నింగ్స్ బ్రేక్ సమయానికి గ్రూప్-బి పాయింట్ల పట్టిక

1. ఆస్ట్రేలియా- పూర్తైనవి మూడు- ఒక గెలుపు- రెండు రద్దు- పాయింట్లు 4- నెట్ రన్‌రేటు (o0.475)
2. సౌతాఫ్రికా- పూర్తైనవి రెండు- ఒక గెలుపు- ఒకటి రద్దు- పాయింట్లు మూడు- నెట్ రన్‌రేటు (o2.140)
3. అఫ్గనిస్తాన్- ఆడింది మూడు- గెలిచింది ఒకటి- ఓడింది ఒకటి- ఒకటి రద్దు - పాయింట్లు 3- నెట్ రన్‌రేటు (-0.990)
4. ఇంగ్లండ్- ఆడింది రెండు- ఓడింది రెండు- పాయింట్లు సున్నా- నెట్ రన్‌రేటు (-0.305)

## దుబాయ్‌లో భారత్‌కు అడ్వాంటేజ్.. ఇంగ్లండ్ మాజీలకు ఇచ్చిపడేసిన గవాస్కర్



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 పాకిస్తాన్, దుబాయ్ వేదికలగా హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతున్న సంగతి తెలిసిందే. వాస్తవానికి ఈ టోర్నీ పాకిస్తాన్ ఒక్క వేదికగానే జరగాల్సి ఉండగా.. ఆ దేశానికి భారత జట్టును పంపేందుకు బీసీసీఐ నిరాకరించింది. భారత క్రికెట్ బోర్డు ఆటగాళ్ల భద్రతను కారణంగా ఐసీసీకి చూపించింది. దీంతో ఐసీసీ ఈ టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు పీసీబీని ఒప్పించింది. దీంతో భారత్ తమ మ్యాచ్‌లను దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా ఆడుతోంది. ఈ క్రమంలో ఒకే వేదికలో మ్యాచ్‌లను నిర్వహించడం ద్వారా భారత్‌కు అడ్వాంటేజ్ కలుగుతోందని ఇంగ్లండ్ మాజీలు నాజర్ హుస్సేన్, మైఖేల్ అథర్టన్ ఐసీసీ తీరును తప్పుబట్టారు. వీరిద్దరే కాకుండా ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్, ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్? ఈ తరహా కామెంట్సే చేశారు. తాజాగా ఇంగ్లండ్ మాజీల వ్యాఖ్యలకు భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ గట్టి కౌంటరిచ్చాడు. ముందు మీ జట్టు సంగతి చూసుకుండి, తర్వాత ఇతర జట్ల గురించి మాట్లాడండి అంటూ సన్నీ ఫైరయ్యాడు. "మీరంతా ఎంతో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు. అంతేకాకుండా చాలా తెలివైన వారు కూడా. అసలు మీ జట్టు(ఇంగ్లండ్) ఎందుకు సెమీస్‌కు అర్హత సాధించలేకపోయిందో సమీక్షించుకుండి సర్. ఎప్పుడూ భారత జట్టుపై దృష్టి సారించే బదులు, మీ సొంత టీమ్‌పై ఫోకస్ చేయవచ్చుగా. మీ ఆటగాళ్లు చాలా పేలవంగా ఆడుతున్నారు. వారు అంచనాలకు తగ్గట్టు రాణించలేకపోతున్నారు. ఫస్ట్ మీ దేశం, మీ టీమ్ గురుంచి ఆలోచించడండి. అంతే తప్ప భారత్‌కు అది జరిగింది, భారత్ ఇలా ఆడింది అని పనికిమాలిన కామెంట్స్ ఎందుకు. భారత జట్టు ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. మీ వ్యాఖ్యలను ఎవరూ పట్టించుకోరు. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ సేవలు అద్భుతం. ఆటపరంగానే కాకుండా, ఆర్థికపరంగా కూడా వెన్నుదన్నుగా నిలుస్తోంది. టెలివిజన్ హక్కులు. మీడియా ఆదాయం ద్వారా భారీగా ఆదాయం వస్తోంది. కామెంటేర్లగా మీరు తీసుకుంటున్న జీతాలు కూడా భారత్ వల్లేనన్న విషయం మర్చిపోకండి "అంటూ ఇండియా టూడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గవాస్కర్ మండిపడ్డాడు. కాగా ఈ మెగా టోర్నీలో ఇంగ్లండ్?? జట్టు గ్రూపు స్టేజిలోనే ఇంటి ముఖం పట్టింది. అఫ్గానిస్తాన్ చేతిలో మరోసారి ఇంగ్లండ్ ఓటమి పాలైంది. ఈ ఓటములకు నైతిక బాధ్యత వహిస్తూ ఇంగ్లండ్ వైట్ బాల్ కెప్టెన్సీ నుంచి జోస్ బట్లర్ తప్పుకున్నాడు.

## 'భారత్‌దే ఛాంపియన్స్ ట్రోఫీ.. ఒకే ఒక్క పరుగు తేడాతో'.. క్లార్క్ జోస్యం



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో టీమిండియా అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తొలి రెండు మ్యాచ్‌ల్లో గెలిచి సెమీస్ బెర్త్‌ను ఖారారు చేసుకున్న భారత జట్టు.. తమ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడేందుకు సిద్దమైంది. ఆదివారం దుబాయ్ వేదికగా న్యూజిలాండ్‌తో భారత్ తలపడనుంది. అనంతరం రోహిత్ సేన సెమీఫైనల్లో దక్షిణాఫ్రికా లేదా ఆస్ట్రేలియాతో తలపడే అవకాశముంది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా టీమిండియా నిలుస్తుందని క్లార్క్ జోస్యం చెప్పాడు. "ఈ మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా, భారత జట్లు తలపడతాయని భావిస్తున్నాను. ఆసీస్ ఛాంపియన్స్‌గా నిలవాలని నేను మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. కానీ టీమిండియాకే విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ సొంతం చేసుకుంటుంది నేను అనుకుంటున్నాను. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే నంబర్ 1 వన్డే జట్టుగా ఉంది. వారిని ఓడించడం అంత ఈజీ కాదు. భారత్, ఆసీస్ మధ్య తుది పోరు హెూరాహెూరీగా జరుగుతుంది. కానీ టీమిండియా ఒక్క పరుగు తేడాతో విజయం సాధిస్తుంది" అని రేవ్ స్పోర్ట్స్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో క్లార్క్ పేర్కొన్నాడు. అదే విధంగా ఈ మెగా టోర్నీ టాప్ స్కోరర్‌గా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ నిలుస్తాడని క్లార్క్ అంచనా వేశాడు. "రోహిత్ శర్మ తిరిగి ఫామ్‌ను అందుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు అతడు కటక్‌లో భారీ సెంచరీ సాధించాడు. అద్భుతమైన షాట్లతో అందరిని అలరించాడు. అతడు ఈ మెగా ఈవెంట్‌లో కూడా మంచి టచ్‌లో కన్పిస్తున్నాడు. రోహిత్ భారత్‌కు కీలకంగా మారనున్నాడు. అతడు తన దూకుడును కొనసాగించాలి. పవర్ ప్లేలో పరుగులు రాబట్టాలన్న అతడి ఉద్దేశ్యంలో ఎలాంటి తప్పు లేదు. రోహిత్ అద్భుతమైన ఆటగాడు. రోహిత్ శర్మ టోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచిన ఆశ్చర్యపోనవసరం లేదు" అని క్లార్క్ చెప్పుకొచ్చాడు. కాగా బంగ్లాదేశ్‌పై 40 పరుగులు చేసిన హిట్‌మ్యాన్.. పాకిస్తాన్ 20 పరుగులతో క్విక్ ఇన్నింగ్స్ ఆడాడు.



## కడుపుబ్బ నవ్వించే 'మ్యాడ్ స్క్వేర్'

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్ కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హీరో నార్నే నితిన్ మాట్లాడుతూ "మ్యాడ్- 1కి అద్భుతమైన స్పందన లభించింది. ఈసారి మ్యాడ్-2 దానికి మించి ఉంటుంది. థియేటర్లలో ఎవరూ సీట్లలో కూర్చొని ఉండరు. అంతలా నవ్వుతారు సినిమా చూస్తూ"అని అన్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "మంచి సినిమా తీశాము. అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాము. రెండు గంటల పాటు మనస్ఫూర్తిగా నవ్వుకోవడానికి ఈ సినిమాకి రండి. స్నేహితులతో కలిసి మా సినిమా చూసి ఎంజాయ్ చేయండి"అని పేర్కొన్నారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ "మ్యాడ్ సినిమాను మీరందరూ చూసి ఎంజాయ్ చేశారు. 'మ్యాడ్ స్క్వేర్' అయితే దానికి పది రెట్లు ఉంటుంది.

## సినిమాలంటే ప్రేమ.. రీఎంట్రీ ఇస్తానంటున్న రంభ!

అందం, అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసిన సీనియర్ హీరోయిన్ రంభ రీఎంట్రీకి రెడీ అవుతోంది. చాలాకాలంగా సినీ ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఆమె ఎట్టకేలకు కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఓ వార్త ఫిల్మీదునియాలో తెగ చక్కర్లు కొడుతోంది. సినిమా అంటే నాకెంతో ప్రేమ. వెండితెరకు తిరిగి రావడానికి ఇదే సరైన సమయం అనిపిస్తోంది. పర్ఫామెన్స్‌కు ప్రాధాన్యత ఉండే పాత్రల్ని ఎంపిక చేసుకోవాలనుకుంటున్నాను. కొత్త తరహా పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించేందుకు ఎదురుచూస్తున్నా.. అని రంభ పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే 2023లోనూ రంభ కమ్‌బ్యాక్ ఇస్తున్నట్లు చెప్పింది. కానీ ఏ సినిమాలోనూ కనిపించనేలేదు. ఈసారైనా ఆమె చెప్పింది నిజమైతే బాగుండంటున్నారు అభిమానులు. మరి ఎలాంటి రోల్‌తో రంభ రీఎంట్రీ ఇస్తుందో చూడాలి!

**రంభ జర్నీ..**

రంభ అసలు పేరు విజయలక్ష్మి. అమృత అనే పేరును స్క్రీన్ నేమ్‌గా మార్చుకుంది. ఆమె నటించిన మొదటి చిత్రం ఆ ఒక్కటి అడక్కు. ఇందులో ఆమె పేరు రంభ. తర్వాతి కాలంలో ఆమె రంభగానే కంటిన్యూ అయిపోయింది. తొలి ముద్దు, బంగారు కుటుంబం, ముద్దుల ప్రియుడు, హిట్లర్, అల్లుడా మజాకా!, బావగారు బాగున్నారా?, బొంబాయి ప్రియుడు, గణేష్, మూడుముక్కలాట.. ఇలా అనేక చిత్రాల్లో నటించింది. కన్నె పిట్టరో కన్ను కొట్టరో.. వంటి ఐటం సాంగ్స్‌లోనూ తళుక్కుమని మెరిసింది. తెలుగుతోపాటు తమిళం, మలయాళ, హిందీ, కన్నడ, బెంగాలీ భాషల్లోనూ అనేక సినిమాలు చేసింది. ఆమె నటించిన చివరి చిత్రం ద ఫిలింస్టార్ (2011లో వచ్చిన మలయాళ మూవీ). 2010లో బిజినెస్‌మెన్ ఇంద్రకుమార్ పద్మనాథన్‌ను పెళ్లి చేసుకుంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు సంతానం. వివాహం తర్వాత సినిమాలకు గుడ్‌బై చెప్పిన ఆమె కెనడాలో సెటిలైంది. కొంతకాలం తర్వాత బుల్లితెరపై తళుక్కుమని మెరిసింది. పలు డ్యాన్స్ రియాలిటీ షోలకు జడ్జిగా వ్యవహరించింది.





## నేనే అత్యధిక సినిమాలు చేశాను

ఎన్నో అడ్డంకులు అవహేళనలు ఎదుర్కొని తాను ఈ స్థాయికి వచ్చానని హాస్యనటుడు బ్రహ్మానందం తెలిపారు. తనకు మా నాన్న నేర్పిన మంచి మాటలు, మంచి పద్ధతులతో వచ్చాను కాబట్టి ఇవాళ ఒక పద్మశ్రీ, ఒక డాక్టరేట్, ఒక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీతగా మీ ముందు ఉన్నానని వివరించారు. వరంగల్ నగరంలోని నిట్ లో స్ప్రింగ్ స్ప్రీ 2025 జరిగిన మహోత్సవం కార్యక్రమంలో హాస్యనటుడు బ్రహ్మానందం ప్రసంగించారు. బ్రహ్మానందం హాలో అనగానే విద్యార్థులు కేరింతలతో హోరెత్తించారు. విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు ఎదురైన మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తాను కాలేజీలో లెక్చరర్ గా పని చేశానని, లక్ష్యం పెట్టుకున్న సాధించేటపప్పుడు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలని సూచించారు. కృషి, పట్టుదలతోనే తాను ఈ స్థాయికి వచ్చానని, జీవితంలో ఎక్కడా రాజీపడకుండా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. 'నా అన్ని అత్యధిక సినిమాలు చేసినవాడు ఈ ప్రపంచంలోనే ఎవడూ లేడు' అని బ్రహ్మానందం పేర్కొన్నారు.



## అల్లుఅర్జున్ కొత్త సినిమా ఎందుకు లేటు

పుష్ప 2 ది రూల్ విడుదలై మూడు నెలలు గడిచిపోయింది. ఇకపై వేగంగా సినిమాలు చేస్తానని చెప్పిన అల్లు అర్జున్ స్టేట్ మెంట్ కి భిన్నంగా ఇప్పటిదాకా కొత్త ప్రాజెక్టు స్టార్ట్ కాలేదు. నిన్న మ్యాడ్ స్క్వేర్ మీడియా మీట్ లో నిర్మాత నాగవంశీ 2025 ద్వితీయార్థంలో బన్నీ త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్యాన్ ఇండియా మూవీ మొదలవ్వొచ్చని చూచాయగా చెప్పారు తప్పించి కాన్ఫిడెంట్ గా అనలేదు. అంటే స్క్రిప్ట్, ప్రీ ప్రొడక్షన్ కి మరింత ఎక్కువ సమయం పడుతుందని క్లారిటీ ఇచ్చినట్టే. దీనికన్నా ముందు కోలీవుడ్ దర్శకుడు అట్లీతో ఐకాన్ స్టార్ ఓ భారీ చిత్రాన్ని లాక్ చేసుకున్న సంగతి నెల రోజుల నుంచి చక్కర్లు కొడుతూనే ఉంది. కానీ అఫీషియల్ అనౌన్స్ మెంట్ రాలేదు. ఎందుకు లేటవుతోందనే దాని మీద అంతర్గత వర్గాల నుంచి కొంత సమాచారం అందుతోంది. అట్లీ బన్నీ కాంబోని గీత ఆర్ట్స్ %-% సన్ పిక్చర్స్ కలిసి నిర్మించాలనేది ప్రాథమికంగా జరిగిన ఒప్పందం. అయితే హీరో (150) , దర్శకుడు (100) ఇతర తారాగణం రెమ్యునరేషన్లకే మూడు వందల కోట్లకు పైనే ఖర్చవుతుందనే లెక్క నిర్మాణ సంస్థలకు షాక్ కి గురి చేసిందట. ఇది కాకుండా ప్రొడక్షన్ కు ఎంత లేదన్నా రెండు వందల కోట్లు పక్కన పెట్టాల్సి ఉంటుంది. అంటే మొత్తం ప్రాజెక్టు ఖరీదు మొదటి స్టేజిలోనే అయిదు వందల మార్కు దాటేసింది. ఇక్కడే వచ్చింది మెలిక. పుష్ప 1800 కోట్లు వసూలు చేసింది కాబట్టి అయిదారు వందలు పెడితే సులభంగా వర్కౌట్ అవుతుందని బయటి వాళ్లకు అనిపించవచ్చు. కానీ పుష్పకు అల్లు అర్జున్ ఇమేజ్ తో సమానంగా పుష్ప బ్రాండ్ బిజినెస్, ఓపెనింగ్స్ తీసుకొచ్చింది.

## ఒక్క ఏడాదిలోనే 8 బ్లాక్ బస్టర్ సినిమాలు ఇచ్చిన హీరోయిన్



సినీరంగంలో ఎవరైనా ఎప్పుడు విజయం సాధిస్తారో చెప్పలేము. కొన్నేళ్లు కష్టపడిన పనిచేసినప్పటికీ అదృష్టం కలిసిరాని తారలు చాలా మంది ఉన్నారు. మరికొందరు మాత్రం మొదటి సినిమాతోనే పాపులర్ అయినవారు ఉన్నారు. కానీ ఫస్ట్ మూవీ సక్సెస్ అయినప్పటికీ ఆ తర్వాత అదే క్రేజ్ కంటిన్యూ చేసేవాళ్లు చాలా తక్కువ ఉన్నారు. కానీ ఈ హీరోయిన్ గురించి మీకు తెలుసా.. ? ఒక్క ఏడాదిలోనే ఏకంగా 8 బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలను అందించింది. ఇప్పటికీ ఆమె పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ ఉన్న హీరోయిన్. ప్రస్తుతం ఆమె వయసు 52 సంవత్సరాలు. ఇప్పటికీ ఇండస్ట్రీలో వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఆమె మరెవరో కాదండి.. సీనియర్ హీరోయిన్ రవీనా టాండన్. 1994లో బాక్సాఫీస్ ను ఏలింది చెప్పుకోవచ్చు. రవీనా టాండన్ మొదటి చిత్రం 'పథర్ కే ఫూల్'. ఈ సూపర్ హిట్ చిత్రం ద్వారా పాపులర్ అయ్యింది. ఆ తర్వాత 1994లో మోహ్రా సినిమాలో కనిపించింది. అక్షయ్ కుమార్, సునీల్ శెట్టి, నసీరుద్దీన్ షా కూడా ఈ చిత్రంలో నటించారు. గోవింద నుండి అక్షయ్ వరకు సినీరంగంలోని స్టార్స్ అందరి సరసన నటించింది. నటి రవీనా టాండన్ నటించిన 8 చిత్రాలు ఒక సంవత్సరంలో భారీ వసూళ్లు సాధించాయి. 1995లో రవీనా, షారుఖ్ కలిసి జమానా దీవానా అనే సినిమాలో నటించారు. యష్ చోప్రా షారుఖ్, రవీనాలను డర్ చిత్రంలో నటించాలని అనుకున్నాడు. కానీ ఈ సినిమా కోసం నటి రవీనాకు ఆ దుస్తులు నచ్చలేదని చెబుతున్నారు. దీని తరువాత, నటి జూహి చావ్లా ఆ పాత్రను పోషించింది. నివేధికల ప్రకారం ఆమె ఆస్తులు రూ.166 కోట్లు. 2004లో ఆమె నిర్మాత అనిల్ తడానీని వివాహం చేసుకుంది. ప్రశాంత్ నీల్, యష్ కాంబోలో వచ్చిన కేజీఎఫ్ 2 చిత్రంలోనూ కనిపించింది రవీనా.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com